వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 8

మంగళవారం, జూన్ 25, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

42 మందికి స్థానచలనం

ఇద్దరు ఐపీఎస్‌లకు కూడా..త్వరలో మరికొన్ని బదిలీలు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. పలు కీలక శాఖలకు ఉన్నతాధికారులను మార్చింది. మరికొందరికి అదనపు బాధ్యతలు అప్పగించింది. వెయిటింగ్‌లో ఉన్న కొందరు ఐఏఎస్‌లకు పోస్టింగులు ఇచ్చింది. ఇద్దరు ఐపీఎస్ అధికారులను కూడా బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. మొత్తంగా 42 మంది ఐఏఎస్ అధికారులకు స్థానచలనం కల్పించారు. దేవాదాయ, చేనేత, జౌళి, హస్తకళల శాఖకు ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించారు. వీటికి అదనంగా చేనేత, జౌళి, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు. సందీప్‌కుమార్ సుల్తానియాను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. అదనంగా ప్రణాళిక శాఖ బాధ్యతలు కూడా అప్పగించారు. వీటితో పాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న

- మిగతా 2వ పేజీలో

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో 63% ఉత్తీర్ణత!

29 వరకు రీకౌంటింగ్.. దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, జూన్ 24: ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విద్యాశాఖ బుర్రా వెంకటేశం సోమవారం విడుదల చేశారు. ఫలితాల్లో మొదటి సంవత్సరంలో 63 శాతం, రెండో ఏడాదిలో 43 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 2,54,498 మంది రెగ్యులర్, 18,913 మంది ఒకేషనల్ విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాశారు. వీరిలో 1,62,520 మంది రెగ్యులర్(63.86%), 10,070 మంది ఒకేషనల్(53.24%) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే 1,38,477 మంది రెగ్యులర్, 15,136 మంది ఒకేషనల్ విద్యార్థులు రెండో ఏడాది పరీక్షలు రాశారు. వీరిలో 60,615 మంది రెగ్యులర్ (43.77%) విద్యార్థులు, 7,737 మంది ఒకేషనల్ (51.12%) విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు. అయితే ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ములుగు జిల్లా మొదటి సంవత్సరంలో 85.29 శాతం, రెండో సంవత్సరంలో 81.49 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానం సాధించింది. రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు ఈనెల 25 నుంచి 29వ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు.

పెరిగిన బాధ్యత

మూడోసారి గెలుపు మాకెంతో గర్వకారణం

బాధ్యతాయుత ప్రతిపక్షం కావాలి: మోదీ

ప్రజాస్వామ్యానికి మచ్చలా ఎమర్జెన్సీ అన్న ప్రధాని

అప్రకటిత ఆత్యయిక పరిస్థితి కొనసాగుతోందన్న ఖర్గే

రాజ్యాంగ పరిరక్షణకు విపక్షం ప్రదర్శన

కొత్త లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

దిల్లీ: ప్రజలు బాధ్యతాయుత విపక్షాన్ని కోరుకుంటున్నారని, ఆ మేరకు మూడోవిడత పదవీకాలంలో అందరినీ కలుపుకొని వెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఏకాభిప్రాయాన్ని ప్రోది చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. రాజ్యాంగాన్ని చెరబట్టి ఆత్యయిక పరిస్థితి విధించడమనేది ప్రజాస్వామ్య చరిత్రపై ఓ నల్లమచ్చలా మిగిలిందన్నారు. సోమవారం 18వ లోక్‌సభ తొలి సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ సభ్యుడిగా ప్రమాణం చేసిన అనంతరం సభలోనూ ప్రసంగించారు. 'శ్రద్ధాసక్తులతో జరిగే చర్చల్ని ప్రజలు కోరుకుంటున్నారు. అవాంతరాలు, నాటకీయ పరిణామాలను కాదు. విపక్షాలు ఈసారైనా తీరు మార్చుకుంటాయని, ప్రజాస్వామ్య హుందాతనాన్ని కాపాడతాయని ఆశాభావంతో ఉన్నాను. వరసగా మూడోసారి అధికారంలోకి రావడం మాకెంతో గర్వకారణం. ఇలా జరగడం గత 60 ఏళ్లలో ఇదే తొలిసారి. ఈ గెలుపుతో మా బాధ్యత మూడురెట్లు పెరిగింది. మూడింతల ఎక్కువ కృషితో మూడురెట్ల ఫలితాన్ని అందిస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నా. ప్రభుత్వాన్ని నడపడానికి మెజారిటీ ఉండాలి. కానీ దేశం మాత్రం ఏకాభిప్రాయంపై నడుస్తుంది. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంతో పాటు దేశ సేవకు ఏకాభిప్రాయం సాధించే దిశగా మా ప్రభుత్వం అన్నివేళలా పాటుపడుతుంది' అని ప్రధాని అన్నారు.

- మిగతా 2వ పేజీలో

మాతృభాషకు జై కొట్టిన కేంద్ర మంత్రులు

లోక్‌సభ సభ్యులుగా తెలుగులో ప్రమాణం

సంప్రదాయ వస్త్రధారణలో కిషన్‌రెడ్డి

ఏపీలోని 24 మంది పూర్తి..

నేడు ప్రమాణం చేయనున్న తెలంగాణ ఎంపీలు

దిల్లీ: కొత్త లోక్‌సభలో మాతృభాషలు ప్రతిధ్వనించాయి. వివిధ రాష్ట్రాల నుంచి లోక్‌సభకు ఎన్నికై కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న మంత్రులు సోమవారం లోక్‌సభ సభ్యులుగా తమ తమ మాతృభాషల్లో ప్రమాణం చేశారు. వారిలో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న గంగాపురం కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలుగులో ప్రమాణం చేశారు.

ఒకరు సంస్కృతంలో..

అక్షర క్రమంలో ఆంధ్రప్రదేశ్ మొదట ఉండటంతో ఆ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీల్లో వైఎస్ అవినాష్‌రెడ్డి తప్ప మిగిలిన 24 మంది సోమవారం ప్రమాణం చేశారు. కేంద్ర మంత్రులు మినహా మిగిలిన వారిలో 12 మంది తెలుగులో, ఏడుగురు ఇంగ్లిష్‌లో, ఒకరు సంస్కృతం, మరొకరు హిందీలో చేశారు. తెలంగాణ ఎంపీలు మంగళవారం ప్రమాణం చేస్తారు.

ఏపీ నుంచి తెలుగులో ప్రమాణం చేసిన వారిలో కలిశెట్టి అప్పలనాయుడు, ఎం.శ్రీభరత్, దగ్గుబాటి పురందేశ్వరి, బాలశౌరి, కేశినేని చిన్ని, లావు శ్రీకృష్ణదేవరాయలు, బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, గురుమూర్తి, దగ్గుమళ్ల ప్రసాద్ ఉన్నారు.

సీఎం రమేష్, ఉదయ్ శ్రీనివాస్, హరీష్ మాథుర్ బాలయోగి, పుట్టా మహేశ్‌యాదవ్, మాగుంట శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మిథున్‌రెడ్డిలు ఇంగ్లిష్‌లో చేశారు.

తెన్నేటి కృష్ణప్రసాద్ సంస్కృతంలో, గుమ్మ తనూజా రాణి హిందీలో ప్రమాణం చేశారు.

పార్లమెంటులో పంచెకట్టుతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జి.కిషన్‌రెడ్డి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పంచెకట్టుతో వచ్చి తెలుగు సంప్రదాయాన్ని ప్రతిబింబించారు. అప్పలనాయుడు 50-అశోకా రోడ్డులోని నివాసం నుంచి పార్లమెంటుకు తెదేపా ఎన్నికల చిహ్నమైన సైకిల్‌పై వచ్చారు. ఒక్కో ఎంపీ తరఫున ఐదుగురు అతిథులను అనుమతించారు. వారంతా ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చొని కార్యక్రమాన్ని తిలకించారు. ఎంపీల ప్రమాణం ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్, ప్యానల్ స్పీకర్ రాధామోహన్‌సింగ్‌ల ఆధ్వర్యంలో సాగింది.

2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

2,450 ఎకరాల రక్షణ శాఖ భూములను అప్పగించండి

కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి వినతి

దిల్లీ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీలో ఇద్దరు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్ర సమస్యలను విన్నవించారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి రాష్ట్రానికి 2.70 లక్షల పట్టణ ఇళ్లను మంజూరు చేయాలని, స్మార్ట్‌సిటీ పథకం కాలపరిమితిని మరో ఏడాది పొడిగించాలని కోరారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తోనూ ఆయన భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో రోడ్ల విస్తరణ కోసం రక్షణ శాఖకు చెందిన 2,450 ఎకరాల భూమిని తెలంగాణకు అప్పగించాలని కోరారు. కాంగ్రెస్ ఎంపీల పదవీ ప్రమాణ కార్యక్రమంలో పాల్గొనడానికి దిల్లీకొచ్చిన ఆయన సోమవారం సాయంత్రం ఎంపీలను వెంటబెట్టుకొని ఇద్దరు కేంద్ర మంత్రులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. "రాష్ట్రంలో మేం నిర్మించతలపెట్టిన 25 లక్షల ఇళ్లలో 15 లక్షల ఇళ్లు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయి. వాటిని లబ్ధిదారులు చేపట్టే ఇళ్ల (బెనిఫిషియరీ లెడ్ కన్‌స్ట్రక్షన్) విధానంలో నిర్మిస్తాం. అందువల్ల ఆ ఇళ్లను ప్రధానమంత్రి ఆవాస యోజన కింద మంజూరు చేయాలి. ఇంటి నిర్మాణ వ్యయం నిధులనూ పెంచాలి. పీఎంఏవై(యూ) కింద ఇప్పటివరకు తెలంగాణకు 1,59,372

- మిగతా 2వ పేజీలో

కేంద్రం అసమర్థత విద్యార్థుల పాలిట శాపంగా మారుతోంది.. మండిపడ్డ కేటీఆర్

హైదరాబాద్ : కేంద్రం అసమర్థత విద్యార్థుల పాలిట శాపంగా మారుతోంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయాలకు పొంతన లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. నీట్ పేపర్ లీకైనా.. కేంద్రం జులై 6 నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తుంది. ఎలాంటి కారణాలు చూపకుండా నీట్ పీజీ పరీక్ష వాయిదా వేశారు. వీటన్నింటికీ కారణం నేషనల్ డిజాస్టర్ అలయన్స్(ఎన్డీఏ) అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. జూన్ 4వ తేదీన నీట్ యూజీ పేపర్ లీక్ అయింది. జూన్ 19న యూజీసీ నెట్ ఎగ్జామ్‌ను క్యాన్సిల్ చేశారు. జూన్ 21న సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ ఎగ్జామ్‌ను వాయిదా వేశారు. జూన్ 22న చివరి నిమిషంలో నీట్ పీజీటీ ఎగ్జామ్‌ను వాయిదా వేశారని కేటీఆర్ పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్ల సమ్మె

ఓపీ సేవలు, తరగతుల బహిష్కరణ

మంత్రితో అసంపూర్తిగా ముగిసిన చర్చలు

హైదరాబాద్, గాంధీ ఆసుపత్రి, సుల్తాన్‌బజార్: రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు సోమవారం సమ్మెలో పాల్గొన్నారు. గ్రీన్ ఛానెల్ ద్వారా ప్రతినెలా స్టైపెండ్ చెల్లింపు సహా ఎనిమిది ప్రధాన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ డాక్టర్లు(జూడాలు).. సోమవారం విధులు బహిష్కరించారు. వైద్య కళాశాలల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, వరంగల్ కేఎంసీ సహా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో జూనియర్ డాక్టర్లు తరగతులను బహిష్కరించి.. సమ్మెలో పాల్గొన్నారు. గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా వైద్య కళాశాల భవనం ఎదుట బైఠాయించి.. సమస్యలను పరిష్కరించాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శించారు. సమ్మెలో భాగంగా ఓపీ సేవలను పూర్తిగా బహిష్కరించగా.. అత్యవసర వైద్య సేవలను మాత్రం కొనసాగించారు.

మంత్రితో చర్చలు..

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో సచివాలయంలో జూడాల ప్రతినిధులు సమావేశమై తమ డిమాండ్లపై చర్చించారు. వాటిపై వివిధ విభాగాలతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. దీంతో చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. సోమవారం రాత్రి వైద్యవిద్య డైరెక్టర్(డీఎంఈ) ఎన్.వాణితో జూడాల ప్రతినిధులు

- మిగతా 2వ పేజీలో

జీవన్‌రెడ్డి నారాజ్

జగిత్యాల ఎమ్మెల్యేను

కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై మనస్తాపం

ఇంకా తనకు పార్టీ, పదవి

ఎందుకని అనుచరులతో వ్యాఖ్య

నచ్చజెప్పేందుకు రంగంలోకి దిగిన మంత్రి శ్రీధర్‌బాబు

జగిత్యాల: జగిత్యాల ఎమ్మెల్యే ఎం.సంజయ్‌కుమార్ ఆదివారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడంతో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఆయన పార్టీకి, పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమవుతున్నారని తెలియడంతో జగిత్యాలలోని నివాసానికి పార్టీ శ్రేణులు భారీగా చేరుకున్నాయి. జీవన్‌రెడ్డి మనస్తాపం చెందినట్లు తెలియడంతో సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు మంత్రి శ్రీధర్‌బాబు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. రెండు గంటలపాటు భేటీ అయ్యారు. ఆయన మనోభావాల్ని అధిష్ఠానం

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మనక్షేత్రం
హైదరాబాద్
మంగళవారం, 25 జూన్ 2024

భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

- మొదటిపేజీ తరువాయి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు కొత్త ఐఏఎస్‌ను నియమించేవరకూ ఆ బాధ్యతల్లోనూ కొనసాగాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. విద్యుత్ శాఖ కార్యదర్శిగా ఉన్న సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీని వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖకు బదిలీ చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఉన్న రొనాల్డ్ రాస్‌ను విద్యుత్ శాఖ కార్యదర్శిగా నియమించారు. జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలు ఆయనకు అప్పగించారు. రవాణా శాఖ కమిషనర్‌గా ఉన్న జ్యోతి బుద్ధప్రకాశ్‌ను రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్, హౌసింగ్ శాఖలకు కార్యదర్శిగా నియమించారు. అదనంగా రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా.. సర్వే సెటిల్‌మెంట్స్, ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్‌గా.. భూభారతి ప్రాజెక్టు డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ కలెక్టర్‌గా పమేలా సత్పతిని కొనసాగిస్తూ ఉత్తర్వులిచ్చారు. ఐపీఎస్ అధికారుల్లో ఏవీ రంగనాథ్‌ను జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిషనర్‌గా.. ఈ స్థానంలో కొనసాగుతున్న న్యాలకొండ ప్రకాశ్‌రెడ్డిని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా బదిలీ చేశారు. ప్రస్తుతం టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న కె.రమేశ్‌బాబును డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. మొత్తంగా ఒకే విడతలో 44 మందికి బదిలీ ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా ఉన్న వికాస్‌రాజ్, అదనపు ఎన్నికల ప్రధానాధికారిగా ఉన్న లోకేశ్‌కుమార్‌లను కూడా మార్చే అవకాశాలున్నట్లు సమాచారం. ఈ మేరకు త్వరలో మరికొందరు ఐఏఎస్‌ల బదిలీలు, పోస్టింగ్‌లు జరగనున్నట్లు తెలుస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్ల సమ్మె

- మొదటిపేజీ తరువాయి

జరిపిన చర్చలూ విఫలం కావడంతో సమ్మె కొనసాగుతుందని ప్రకటించారు.

ప్రతినెలా స్టైపెండ్ కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని జూడాలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతినెలా స్టైపెండ్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఏళ్లుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. పెరుగుతున్న మెడిసిన్ సీట్లకు అనుగుణంగా హాస్టళ్ల వసతి పెరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఉస్మానియా ఆసుపత్రికి కొత్త భవనం నిర్మించకపోవడంతో భయం భయంగా వైద్యసేవలు అందించాల్సి వస్తోందని తెలిపారు. కాకతీయ వైద్య కళాశాలలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. వైద్య కళాశాలల్లో జూడాలకు కనీస సదుపాయాలు లేవన్నారు. మంత్రితో భేటీ అనంతరం జూనియర్ డాక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీహర్ష మాట్లాడుతూ స్టైపెండ్, విధుల్లో భద్రత, కేఎంసీలో రోడ్ల మెరుగు సహా వివిధ అంశాలపై చర్చల్లో స్పష్టత రాలేదని పేర్కొన్నారు.

సేవలకు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు

జూడాల సమ్మె నేపథ్యంలో ఆసుపత్రుల్లో వైద్యసేవలకు అంతరాయం కలగకుండా వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వైద్యుల సెలవులను రద్దు చేసింది. ఓపీ సేవలకు అంతరాయం కలగకుండా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు ఏర్పాట్లు చేశారు. సోమవారాల్లో ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో అవుట్‌పేషెంట్ల సంఖ్య భారీగా ఉంటున్న నేపథ్యంలో.. వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి సేవలందించారు. సెలవుల్లో వెళ్లిన వైద్యులందరినీ వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించినట్లు గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.రాజారావు వెల్లడించారు. కోఠిలోని ప్రభుత్వ ఈఎన్‌టీ, సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో వైద్యసేవల్లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు సూపరింటెండెంట్లు డా.శంకర్, డా.రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. కాగా, జూడాల సమ్మెకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) మద్దతు ప్రకటించింది. వారి సమస్యలను పరిష్కరించాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా.కాళీప్రసాద్‌రావు ప్రభుత్వాన్ని కోరారు.

2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

- మొదటిపేజీ తరువాయి

ఇళ్లు మంజూరు చేసి, రూ.2,390.58 కోట్లు గ్రాంటుగా ప్రకటించారు. వాటిలో ఇప్పటివరకు రూ.1,605.70 కోట్లు మాత్రమే విడుదల చేశారు. మిగతా నిధులనూ విడుదల చేయాలి.

స్మార్ట్ సిటీ మిషన్ గడువు పొడిగించాలి

అలాగే స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్‌లో 45 పనులు పూర్తవగా... రూ.518 కోట్లతో చేపట్టిన 66 పనులు కొనసాగుతున్నాయి. కరీంనగర్‌లో 25 పనులు పూర్తవగా, రూ.287 కోట్ల వ్యయంతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయి. పథకం కాలపరిమితి ఈ ఏడాది జూన్ 30తో ముగుస్తోంది. పనులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నందున అవి ముగిసే వరకు(2025 జూన్) పొడిగించాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి మనోహర్‌లాల్‌ను కోరారు.

ఆ భూముల బదులు... రక్షణ శాఖవి బదలాయించండి

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిశారు. అనేక సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. "హైదరాబాద్‌తోపాటు నగరం చుట్టుపక్కల రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్ల నిర్మాణం తదితరాల కోసం రక్షణ శాఖ భూముల అవసరముంది. రావిర్యాలలో తెలంగాణకు చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సీఐ) ఉపయోగించుకుంటోంది. అందుకు ప్రతిఫలంగా 2,450 ఎకరాల రక్షణ శాఖ భూములను మా రాష్ట్రానికి బదలాయించండి. వరంగల్‌కు సైనిక పాఠశాలను మంజూరు చేయాలి" అని కోరారు. ముఖ్యమంత్రి వెంట పార్లమెంటు సభ్యులు మల్లు రవి, రామసహాయం రఘురాంరెడ్డి, బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కుందూరు రఘువీర్‌రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి ఉన్నారు.

పెరిగిన బాధ్యత

- మొదటిపేజీ తరువాయి

..ఆ పొరపాటు పునరావృతం కాకూడదు

"అత్యవసర పరిస్థితి విధించి మంగళవారానికి 49 ఏళ్లు పూర్తవుతాయి. ఆ పొరపాటు పునరావృతం కాకూడదు. దేశానికి మంచి, బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేందుకు, సామాన్యుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు విపక్షాలు సహకరించాలి. ప్రజాస్వామ్య పార్లమెంటరీ చరిత్రలో ఇదో అద్భుతమైన రోజు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా లోక్‌సభ సభ్యులు కొత్త పార్లమెంటు భవనంలో ప్రమాణం చేస్తున్నారు. ఈ శుభ సమయాన కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతాభినందనలు. ప్రజలు మా విధానాలను విశ్వసించారు. దేశానికి మూడోసారి సేవ చేసే భాగ్యాన్ని కల్పించారు. సరికొత్త నమ్మకంతో నేడు కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నాం. రాజ్యాంగానికి గౌరవమిచ్చి నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకెళ్దాం" అని మోదీ చెప్పారు. సభ్యులందరితో కలిసి వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సభలో సభ్యుడిగా ప్రమాణం చేస్తున్నప్పుడు విపక్షాలు గళమెత్తి, 'నీట్'పై నినాదాలు చేశాయి. ఈ పరీక్ష విశ్వసనీయతే ప్రశ్నార్థకంగా మారిందన్నాయి.

ఆమె ప్రకటించాక చేశారు.. మీరు చెప్పకుండా కొనసాగిస్తున్నారు: కాంగ్రెస్

ఎమర్జెన్సీ విషయంలో మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్పందించారు. 50 ఏళ్ల క్రితం విధించిన ఎమర్జెన్సీ గురించి ప్రధాని నిరంతరం ప్రస్తావిస్తూనే ఉంటారన్నారు. ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు ప్రకటించాకే ఇందిరాగాంధీ ప్రభుత్వం దానిని అమలుచేసిందని, అలాంటి ప్రకటన లేకుండానే ఎమర్జెన్సీని మోదీ పదేళ్లుగా కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు. నైతికంగా, రాజకీయంగా ఓడిపోయినా భాజపాలో అహంకారం తగ్గలేదని విమర్శించారు. మాటలతో ప్రజలను మభ్యపెడుతూ అధికారంలో కొనసాగేందుకు మోదీ ఎంతకాలం ప్రయత్నిస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య నిబంధనలను ఉల్లంఘిస్తోందని, అందుకే భాజపాకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు ఏకమయ్యాయని చెప్పారు. ప్రశ్నపత్రాల లీకేజీ, ఎగ్జిట్‌పోల్- స్టాక్‌మార్కెట్ కుంభకోణం, జనాభా లెక్కలు, కులగణన వంటి కీలకాంశాలపై మోదీ ఎలాంటి ప్రస్తావనా చేయడం లేదని విమర్శించారు.

ఎంపీల నిరసనలు

ప్రొటెం స్పీకర్‌గా భాజపా ఎంపీ భర్తృహరి మహతాబ్‌ను నియమించడంపై ఇండియా కూటమి నిరసనలు చేపట్టింది. ముందుగా కూటమి ఎంపీలు పార్లమెంటు సముదాయంలోని పాత భవనం వద్ద కలుసుకుని, నూతన భవనం వరకు ప్రదర్శనగా వచ్చారు. మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరు ప్రతులను చేతపట్టుకుని కొంతసేపు నిరసన చేపట్టారు. పార్లమెంటు సంప్రదాయాలను భాజపా పాటించడం లేదని ఆరోపించారు. రాజ్యాంగంపై దాడులను ఆపేందుకే మోదీ ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు రాజ్యాంగ ప్రతులతో నిరసనలు చేపట్టామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తెలిపారు. ఈ ప్రదర్శనలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, ఖర్గేలతో పాటు ఇతర పార్టీలకు చెందిన సుదీప్ బంధోపాధ్యాయ్ (తృణమూల్), టి.ఆర్.బాలు (డీఎంకే) తదితరులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని, అందుకు తాము పాటుపడతామని నినాదాలు చేశారు. భాజపా అంటే 'ఇండియన్ పేపర్ లీక్' (ఐపీఎల్) టీంగా మారిందని ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ విమర్శించారు.

కాంగ్రెస్‌లోకి పోచారం

కండువా కప్పి ఆహ్వానించిన ఖర్గే

నా రాజకీయ జీవితం కాంగ్రెసలోనే మొదలైంది.. ముగిసేదీ కాంగ్రెస్ లోనే

రేవంత్ నాయకత్వాన్ని బలపరిచేందుకే కాంగ్రెసలోకి: శ్రీనివాస్ రెడ్డి

న్యూఢిల్లీ, జూన్ 24: మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పోచారం ఇటీవల బీఆర్ఎసను వీడి కాంగ్రెసలో చేరిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి మరీ కాంగ్రెస్ కండువా కప్పారు. సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కూడా ఢిల్లీకి చేరుకున్నారు. తన కుమారుడు భాస్కర్ రెడ్డితో కలిసి సోమవారం రాత్రి ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో ఖర్గేను కలిశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. మంగళవారం పార్టీ అగ్ర నేతలను కలవనున్న సీఎం రేవంత్.. పోచారం శ్రీనివాస్ రెడ్డిని వారికి పరిచయం చేయనున్నారని తెలిసింది. అనంతరం మీడియాతో మాట్లాడిన పోచారం.. కాంగ్రెసతోనే తన రాజకీయ జీవితం మొదలైందని,చివరికి ముగిసేదీ కాంగ్రెసలోనేనని అన్నారు.

ఆరు నెలలుగా ప్రభుత్వ పరిపాలనను గమనిస్తున్నానని, సీఎం రేవంత్ అంకితభావంతో పని చేస్తున్నారని కొనియాడారు. సమర్థవంతమైన పాలనను అందిస్తున్నారని కితాబునిచ్చారు. రైతులకు మంచి జరగాలనే రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ తనతోపాటు తన అనుచరులు మొత్తం కాంగ్రెసలో చేరినట్లు తెలిపారు. ఎన్టీఆర్ పిలుపుతో టీడీపీలో చేరానని, పదేళ్లు కేసీఆర్ నాయకత్వంలో పని చేశానని చెప్పారు. తిరిగి కాంగ్రెసలో చేరడం సంతోషంగా ఉందన్నారు.

అయోధ్య రామాలయం పైకప్పు లీక్

సీజన్‌లో తొలి భారీవర్షానికే గర్భగుడిలోకి నీరు

రామ్ లల్లా ఎదుట.. పూజారి కూర్చునే చోట లీక్

అయోధ్య, జూన్ 24: అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన అయోధ్య రామాలయం గర్భగుడి పైకప్పు.. ఆర్నెల్లయినా కాకముందే.. కురిసిన తొలి భారీ వర్షానికే లీక్ అవుతోంది! శనివారం అర్ధరాత్రి అయోధ్యలో కురిసిన కుండపోత కారణంగా నీరు కారుతోందని ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ సోమవారం తెలిపారు. రామ్‌లల్లా ముందు పూజారి కూర్చునే స్థలంలో, వీఐపీలు దర్శనం చేసుకునే స్థలంలో నీరు లీక్ అవుతున్నట్టు ఆయన వివరించారు. వానలు ఇలాగే భారీగా కురుస్తుంటే లోపల కూర్చుని పూజ చేయడం కూడా కష్టమేనని ఆందోళన వ్యక్తం చేశారు. "ఇది చాలా ఆశ్చర్యంగా ఉంది. దేశం నలుమూలల నుంచీ ఇంజనీర్లు వచ్చి రామాలయాన్ని నిర్మిస్తున్నారు.

జనవరి 22న ఆలయాన్ని ప్రారంభించేశారు. కానీ.. భారీ వర్షం కురిస్తే పైకప్పు కారుతుందని ఎవరికీ తెలియదు. ప్రపంచప్రఖ్యాతి గాంచిన ఒక ఆలయం పైకప్పు లీక్ అవడం చాలా ఆశ్చర్యకరం. ఇలా ఎందుకు జరుగుతోంది?" అని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. అంతమంది పెద్ద ఇంజనీర్ల సమక్షంలో ఇలా జరగడమేంటని నిలదీశారు. ఆలయ నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని.. గుడి ప్రాంగణంలోకి చేరిన నీరు బయటకు వెళ్లే మార్గం కూడా లేకుండా నిర్మించారని సత్యేంద్రదాస్ ఆరోపించారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆలయ అధికారులకు విజ్ఞప్తి చేశారు.



జీవన్‌రెడ్డి నారాజ్

- మొదటిపేజీ తరువాయి

దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మంత్రితో భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తును కాలమే నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసి ఉదయమే జీవన్‌రెడ్డి అనుచరులు జగిత్యాలలోని ఆయన నివాసానికి చేరుకున్నారు. ఆయన వారితో మాట్లాడుతూ ఉదయం పత్రికల్లో చూసి ఎమ్మెల్యే చేరిన వార్త తెలుసుకోవాల్సిన పరిస్థితి రావడమేంటని, తనకు మాట వరసకైనా చెప్పకుండా చేర్చుకోవడమేమిటని నొచ్చుకున్నారు. తన వయసుకు, 40 సంవత్సరాల సీనియారిటీకి అధిష్ఠానం ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా నాకు ఈ పార్టీ ఎందుకు.. ఎమ్మెల్సీ పదవి ఎందుకు అని అన్నారు. ఎమ్మెల్సీ తీవ్ర మనస్తాపం చెందారని తెలిసి దిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు మంత్రి డి.శ్రీధర్‌బాబు సాయంత్రం 6:30 గంటలకు జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకుని దాదాపు రెండు గంటలపాటు మాట్లాడారు. ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, కోరుట్ల ఇన్‌ఛార్జి నర్సింగరావు తదితరులతో కలిసి ఆయనకు నచ్చజెప్పారు. అందరికీ మార్గదర్శకులుగా ఉన్న మీరు నిరాశ చెందవద్దని కోరారు.

జీవన్‌రెడ్డే మాకు పెద్దదిక్కు: మంత్రి శ్రీధర్‌బాబు

జీవన్‌రెడ్డే మాకు పెద్ద దిక్కు అని మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. ఆయనతో మాట్లాడిన తర్వాత మంత్రి విలేకరులతో మాట్లాడారు. "రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, లేకున్నా కార్యకర్తలు, ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి ఆయన. వారి బాటలో మేం నడుస్తున్నాం. ప్రభుత్వానికి అండగా ఉండేందుకే ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుంటున్నాం. కార్యకర్తల మనోభావాలను గౌరవించే బాధ్యత పార్టీపై ఉంది. జీవన్‌రెడ్డి అధైర్యపడొద్దు. ఆయన మనోభావాలు, కష్టాలను సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దృష్టికి తీసుకువెళ్లి అన్నివిధాలా న్యాయం జరిగేలా చూస్తాం" అని శ్రీధర్‌బాబు చెప్పారు. ఆయనకు ఏమైనా హామీ ఇచ్చారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి స్పందిస్తూ ఆయన పెద్దదిక్కు ఆయనకు తామేం హామీ ఇస్తామన్నారు.

ఎవరితో పోరాటం చేశానో వారినే తీసుకున్నారు: జీవన్‌రెడ్డి

భవిష్యత్తును కాలమే నిర్ణయిస్తుందని శాసనమండలి సభ్యుడు టి.జీవన్‌రెడ్డి అన్నారు. మంత్రి మాట్లాడి వెళ్లిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. దశాబ్దకాలం ఎవరితో పోరాటం చేశామో ఆ ఎమ్మెల్యేనే ఏకపక్షంగా పార్టీలో చేర్చుకోవడంతో కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయని, అందుకు అనుగుణంగా భవిష్యత్తు నిర్ణయం తీసుకుంటానన్నారు. శాసనసభలో సంఖ్యాబలం కారణమో, ప్రభుత్వానికి అండగా ఉండేందుకో ఎమ్మెల్యేను చేర్చుకునేముందు కార్యకర్తల అభిప్రాయం తెలుసుకోవాల్సిందని పేర్కొన్నారు. ఇటీవలి ఎన్నికల్లో అనుకున్న ఫలితం రాకున్నా ప్రజలకు అందుబాటులో ఉన్నానని, భవిష్యత్తులో కూడా ఉంటానన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బకాయి బిల్లులు వేతనాలు చెల్లించాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

జిల్లావ్యాప్తంగా పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులు

తెచ్చిన అప్పులకు మిత్తి కట్టలేని పరిస్థితి

కనీస వేతనం పదివేలు కల్పించాలి

కార్మికులకు గుర్తింపు కార్డు అందించాలి

మధ్యాహ్న భోజన కార్మికులు, సిఐటియు నాయకులు

కార్యాలయం గేటు వద్దకు వచ్చి వినతి పత్రం అందుకున్న జాయింట్ కలెక్టర్

ఇబ్రహీంపట్నం: కలెక్టరేట్: జూన్24 (వాయిస్ టుడే) మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయిలో ఉన్న గౌరవ వేతనం బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.

జిల్లా వ్యాప్తంగా వందలాది మంది మధ్యాహ్న భోజనం కార్మికులు ఈ దర్నాలో పాల్గొన్నారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని నినదించారు. కలెక్టర్ బయటికి వచ్చి తమ సమస్యలు వినాలని పట్టుపట్టారు. కలెక్టర్ కారుకు అడ్డుకోవాలని ప్రయత్నించగ అప్పటికే కారు వెళ్ళిపోయింది. దీంతో కార్మికులంతా గేటుకు అడ్డంగా కూర్చున్నారు. కలెక్టర్ కార్యాలయం నుంచి బయటికి వచ్చే వాహనాలు, లోపలికి వెళ్ళే పలు వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కార్యాలయం గేటు వద్దకు వచ్చి వినతి పత్రం తీసుకుని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యెలమోని స్వప్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని, నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనితో కార్మికులు అప్పుల పాలు అవుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రమంతటా గృహ లక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ 500లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలు శ్రీకారం చుట్టింది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైయినా గ్యాస్ ను సబ్సిడీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం అమలు చెయ్యాలని అన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ రోజు ధర్నాతో మన పెండింగ్ బిల్లులు, వేతనాలు రాకపోతే వారంరోజుల తర్వాత పాఠశాలలో వంట బందుపెట్టి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డి కిషన్, పోచమోని కృష్ణ, ఇ నర్సింహ, బట్టి బాలరాజు, శ్రీను, మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అలివేల ఉపాధ్యక్షురాలు గణేశ్, కోశాధికారి సరిత, జిల్లా నాయకులు శిరీష, పద్మ, లక్ష్మమ్మ, లక్ష్మి, భాస్కర్, శ్రీలత, రమాదేవి, మల్లారి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగదీశ్వర్ గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంల ఆశీస్సులు

శేరిలింగంపల్లి, జూన్ 24(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరిం చుకుని సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలను వారి నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్యకరమైన జీవితంతో ప్రతి అడుగు ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా చూడాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని జగదీశ్వర్ గౌడ్ సూచించారు.

ఘనంగా జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, జూన్ 24(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పార్టీ ఇంచార్జి, జగదీశ్వర్ గౌడ్ జన్మదినం సందర్భంగా సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా హఫీజ్ పేట్ లోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాలులో మమత హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంపును కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి. జగదీశ్వర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ వారు ప్రజా సేవా చేస్తూ, ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నాని అన్నారు. వారు చేసే సామాజిక సేవా కార్యక్రమాలలో తాను కూడా పాలు పంచుకుంటానని, వారికీ అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలిపారు.ఈ సందర్భంగా పలు రోగులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ చేతుల మీదుగా మందులు పంపిణి చేసారు.

ఘనంగా జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, జూన్ 24(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీష్ గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం నల్లగండ్ల లోని నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, సీనియర్ గొట్టిముక్కల వెంకటేశ్వర రావు బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మున్ముందు మరెన్నో ఉన్నతపదవులను పొందాలని అకాంక్షించారు.

లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

హైదరాబాద్, జూన్ 24(వాయిస్ టుడే) నగరంలో మాదకద్రవ్యాల వినియోగం వలన సంభవించే దుష్పరిణామాల అంశంపై నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో సోమవారం సెక్రటరీ టి. అరుణ కుమారి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాలను వినియోగించడం వల్ల శారీరకంగా, మానసికంగా సంభవించే నష్టాల గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఆమె హితవు చెప్పారు. ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ అరుణ కుమారి, విద్యార్థులకు డ్రగ్స్ పై వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఇన్ స్పెక్టర్ రాంబాబు, సబ్ ఇన్ స్పెక్టర్ శివ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేందర్, ప్యారా లీగల్ వాలెంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి గర్వపడేలా అనేకమంది జీవితంలో వెలుగులు నింపిన దార్శనికుడు రామోజీరావు

కమ్మ సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, జూన్ 24(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని జీఎస్ఎం మాల్ లో గల మధుర బంకేట్ హాల్ లో పఠాన్ చెరువు, శేరిలింగంపల్లి, మియాపూర్, బీహెచ్ఈఎల్ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు సంస్మరణ సభలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు కమ్మసంఘం సభ్యులతో కలిసి ఎమ్మెల్యే , కమ్మ సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అరెకపూడి గాంధీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆయన మరణం చాలా బాధాకరమని. తెలుగు ప్రజలకే కాదు దేశానికి తీరని లోటు అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. జీవితంలో ఎన్నిఒడిదోడుకులు ఎదురైనా తాను ఎంచుకున్న ప్రతి రంగంలో విజయం సాధించిన పద్మ విభూషన్ అవార్డు గ్రహీత చెరుకూరి రామోజీ రావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూనే తన సంస్థల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి జీవనోపాధి కల్పించిన ఘనత రామోజీరావుకే దక్కుతుందని, దేశానికి అన్నం పెట్టే రైతులకు అన్ని విధాలుగా చేదోడువాదోడుగా ఉంటూ వారికి సలహాలు ఇచ్చేందుకు అన్నదాత పత్రిక ను స్థాపించి కోట్లాది రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అదేవిధంగా రామోజీ ఫిలిం సిటీని నిర్మించి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు. తెలుగు మీడియా రంగంలో తనకంటూ ఒక అధ్యాయాన్ని లిఖించుకున్నరు రామోజీ రావు ఈనాడు దినపత్రిక ద్వారా తన కలంతో ఒక సమాజాన్ని ప్రభావితం చేసిన ఆయన ఇక లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని, తన లాంటి దార్శనీకులు నూటికో కోటికో ఒకరు ఉంటారన్నారు. రామోజీ రావు ఆయన మన మధ్యన ఇకలేన్న వార్త నన్ను ఎంతగానో బాధించిందని, ఆ మహనీయుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకి నా ప్రగాఢ సానుభూతిని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, పఠాన్ చెరువు కమ్మసంఘం అధ్యక్షులు తాళ్లూరి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కొల్లి వెంకటేశ్వర రావు, కోశాధికారి పాపారావు, మరియు విజేత సూపర్ మార్కెట్ ఎండి జగన్మోహన్ రావు, సుబ్బారావు, అడపా రామారావు, రాఘవేంద్రరావు, నరేంద్ర ప్రసాద్ , సూర్యనారాయణ, ప్రసాద్, మండవ వేణు, బాలకృష్ణ , చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి రావాలని పొర్లుదండాలు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలంటూ సోమవారం పొర్లు దండాలు పెడుతూ ఆయన అభిమానులు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గానికి చెందిన బీర్ల ఐలయ్యకు బీసీ కోటాలో మంత్రి పదవి ఇవ్వాలన్నారు. బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేయాలని విజ్ఞప్తి చేశారు..పొర్లు దండలు పెట్టిన వారిలో కోల మణికంఠ గౌడ్,కోటగిరి స్వామి గౌడ్ ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం డీ మహిళ మృతి

బొంగులూరు సర్వీస్ రోడ్డులో ప్రమాదం

ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి

ఇబ్రహీంపట్నం: జూన్24 (వాయిస్ టుడే) ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధి, బొంగులూరు సర్వీస్ రోడ్డు వద్ద ప్రమాదం, ఆసుపత్రికి తరలిస్తుండగా మహిళ మృతి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్డు సర్వీసు రోడ్డులో వెళ్తున్న మహిళను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయం తగిలిందని పోలీసులు గుర్తించారు. బాధితురాలిని 108వాహనంలో ఉస్మానియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఆస్పత్రికి చేరుకునేలోపే మృతి చెందింది. మృతురాలి పేరు, ఊరు పేరు వివరాలు తెలియ రాలేదు. మృతురాలు వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉండవచ్చు అని పోలీసులు భావిస్తున్నారు. ఆమె పింక్ కలర్ రెడ్ చెక్ కుర్తా ధరించి ఉంది. కటింగ్తో కూడిన జుట్టు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని సిఐ రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

ఈశ్వరమ్మ కేసును పాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించాలి

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య

నిమ్స్లో బాధితులను పరామర్శించిన మాల మహానాడు నాయకులు

హైదరాబాద్ : జూన్ 24 (వాయిస్ టుడే) నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొల చింతపల్లి కి చెందిన చెంచు మహిళ ఈశ్వరమ్మ ను చిత్రహింసలు పెట్టి అత్యాచారం, హత్యాయత్నం చేసిన నిందితుల కేసును పాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి కఠినంగా శిక్షించాలని,భవిషత్ లో ఆదివాసీలు, దళితులు, మహిళల పై దాడులు జరగకుండా చూడాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిందితులు వారి భూమి కాజేయటానికే ఈ ఘాతుకానికి పాల్పడ్డారు అని తెలిసిందని నిందితులు ఆక్రమించిన చెంచుల భూముల తో పాటు నిందితుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధిత కుటుంబానికి ఇవ్వాలని చెన్నయ్య కోరారు. సోమవారం నాడు నిమ్స్ ఆసుపత్రి లో బాధితులను పరామర్శించిన వారిలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నే శ్రీదర్ రావు, తాలుక రాజేష్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

కూకట్ పల్లి, జూన్ 24(వాయిస్ టుడే) అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టోలో పెట్టిన నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం మంత్రివర్గ ఏర్పాటుచేసిన సమావేశంలో ఏకగ్రీవంగా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తీర్మానం చేశారు. దీనికి హర్షం వ్యక్తం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి రైతు బజార్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి అన్నారు. ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి రూ.2 లక్షల రుణమాఫీ చేయించడం ఇది చరిత్రలో సురిస్థిరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ వారికి ఇబ్బందులు తలెత్తినా ఆదుకునే ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అయినప్పటికీ కేసిఆర్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ నేతలు తరచూ విమర్శలు చేస్తూ ప్రజలకు దూరమవుతున్నారని, ఇక ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అసలైన నిరుపేదల కోసం పనిచేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసే కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలు ఉన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, గాలి బాలాజీ, అరవింద్ రెడ్డి, అప్పారావు, బాకీ, శివ చౌదరి, సంజీవ, రాజేందర్, రజిత, రేష్మ, జోజమ్మ, బండి సుధ తదితరులు పాల్గొన్నారు.

విజయ డెయిరీలో రూ.53 లక్షల కాజేసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి

మూడు నెలలు గడిచినా గోప్యత పాటిస్తూ ఉద్యోగిని కాపాడే ప్రయత్నంలో ఉన్నతాధికారులు

సికింద్రాబాద్, జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విజయ డెయిరీ (తెలంగాణ స్టేట్ డెయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్) లో అక్రమార్కులు ఇస్టా రీతిన వ్యవహరిస్తున్న తీరు వెలుగులోకి వచ్చింది. అవినీతిని నియంత్రించాల్సిన అధికారులే అవినీతి ఉద్యోగిని కాపాడుతున్నారని ఉద్యోగులే చర్చించుకుంటున్నారు. అక్షరాల అర కోటి రూపాయలు ఔట్సోర్సింగ్ ఉద్యోగి దిగమింగిన ఘటన జరిగి మూడు నెలలు గడిచినా, ఈ ఉదంతంపై ఉన్నతాధికారులు గోప్యత పాటించడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

రూ.53 లక్షలు గోల్మాల్ వ్యవహారం

విజయ డెయిరీ తిరుమలగిరి జోనల్ పరిధిలో ఏజెంట్లు, పాల విక్రేతలు, మిల్క్ కార్డుల సొమ్ము సేకరించి, బ్యాంకులో డిపాజిట్ చేసే ఉద్యోగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగి నాగరాజు పనిచేసేవాడు. డెయిరీ లోనే జూనియర్ మేనేజర్ గా పనిచేసే అతడి తండ్రి సుదర్శన్ సిఫార్సు ద్వారా నాగరాజు ఉద్యోగంలో చేరాడు. సేకరించిన సొమ్మును బ్యాంకు వాళ్లే కార్యాలయానికి వచ్చి తీసుకెళ్లే వారు. ఈ క్రమంలో గత కొంత కాలంగా సొమ్ము సేకరించి, కొంత మొత్తం మాత్రమే బ్యాంకులో డిపాజిట్ చేస్తూ, కంపెనీకి సంబంధించిన యాప్ లో తప్పుడు రశీదులు పెడుతూ అధికారులను ఏమార్చే వాడు. ప్రతీరోజూ లెక్కలు చూసి, ఏదైనా తేడా లుంటే చూడాల్సిన అకౌంట్స్ విభాగం వారు సైతం దీనిని గమనించ లేకపోవడం గమనార్హం. మార్చి నెల 13 న జమ చేసిన సొమ్ములో తేడా ఉందని, 15 వ తేదీ నుంచి నాగరాజు విధులకు రావడంలేదని అధికారులు గుర్తించారు. దీనిపై రీజనల్ సేల్స్ మేనేజర్ (ఆర్.ఎస్.ఎం), జోనల్ ఆఫీస్ ఇంచార్జి ఇద్దరూ కలిసి విచారించి, విక్రేత ల నుంచి రావాల్సిన రూ.7,28,760 ను సేకరించి, 21 వ తేదీన అకౌంట్లో జమ చేశారు. అనంతరం అకౌంట్స్ విభాగానికి చెందిన అధికారులు నగదు జమ కు సంబంధించిన రశీదు లను చూపించాలని కోరగా, 18 వ తేదీన ఇదే విషయాన్ని నాగరాజుకు ఆర్.ఎస్.ఎం తెలిపారు. ఆ తరువాత నాగరాజు కేంద్ర కార్యాలయంలోని అకౌంట్స్ విభాగానికి వెళ్లి తాను ఏ రోజు వచ్చిన సొమ్ము అదే రోజు బ్యాంకులో జమ చేశానని చెప్పినప్పటికీ, రశీదులు సమర్పించ లేదు. 23 న నాగరాజును కార్యాలయానికి పిలిపించగా, తల్లిదండ్రులతో కలిసి వచ్చిన ఆయన లెక్కల వివరాలను తిరిగి పరిశీలించేందుకు అనుమతించాలని కోరాడు. ఆ తరువాత ఎన్నిసార్లు వారిని సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందించలేదు. మొత్తం లెక్కలు తనిఖీ చేయగా, రూ.53 లక్షలు తేడా రావడంతో జోనల్ ఆఫీస్ ఇంచార్జి తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఏప్రిల్ 18 న ఫిర్యాదు చేశారు.

ఈ సమగ్ర అవినీతి ఉదంతంలో ఎన్నో అనుమానాలు ఉన్నాయని ఉద్యోగులు వ్యాఖ్యానిస్తున్నారు. రోజూ లెక్కలు చూస్తూ ఏవైనా తేడాలుంటే పట్టుకోవాల్సిన అకౌంట్స్ విభాగం వారు దీనిని నెలల తరబడి గుర్తించలేదంటే, దీని వెనుక పెద్ద తలలే ఉండొచ్చని చర్చించుకుంటున్నారు. ఘటన జరిగి మూడు నెలలు గడుస్తున్నా అధికారులు గోప్యత పాటిస్తుండడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది. అసలు దొంగలను వదిలేయడం వెనుక పెద్ద కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం ఉదంతంపై సమగ్ర విచారణ జరిపి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

తమ పరిధి కాదంటున్న అధికారులు..!

డెయిరీలో సొమ్ము స్వాహా ఉదంతంపై అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించగా, అది తమ పరిధి కాదంటూ అధికారులు తప్పించుకున్నారు. రీజనల్ సేల్స్ మేనేజర్ సబిత, జీఎం మల్లికార్జున్ లను ఇద్దరినీ ఫోన్ లో సంప్రదించగా, అది అడ్మినిస్ట్రేషన్ వ్యవహారమని, తాము చెప్పలేమంటూ చేతులు దులుపుకోవడం గమనార్హం.

నిరుద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

నిరుద్యోగ జేఏసి చైర్మన్ మోతిలాల్

సికింద్రాబాద్, జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని నిరుద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఓయూలో దీక్ష చేపట్టారు. దీక్ష చేస్తున్న వారిని పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసి ఓయూ పి ఎస్ కు తరలించారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ నిరుద్యోగుల డిమాండ్లను పరిష్కరించకుంటే నిరాహార దీక్ష చేపడతామని ముందే రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించామన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో దీక్ష చేపట్టినట్లు చెప్పారు. పోలీసులు తమ దీక్షను బగ్నం చేసి అరెస్టు చేశారని మండిపడ్డారు. తమకు అరెస్టులు కొత్త కాదని, ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరించే వరకు ఊరుకునేది లేదన్నారు. గ్రూప్ వన్ 1:100 రేషియోలో తీయాలని, గ్రూప్ 2 పోస్టులు రెండు వేలు, గ్రూప్ 3 మూడు వేల పోస్టులు పెంచాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ ని రద్దుచేసి మెగా డీఎస్సీ ప్రకటించి పోస్టుల సంఖ్య పెంచాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగుల డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

గాంధీలో జూనియర్ జూడాల సమ్మె, విధుల బహిష్కరణ

సికింద్రాబాద్, జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ డాక్టర్లు (జూడా) సమ్మె బాట పట్టారు. ఈ మేరకు సోమవారం గాంధీ ఆసుపత్రిలో తమ డ్యూటీలను బహిష్కరించి. మెయిన్ బిల్డింగ్ వద్ద బైఠాయించి, డిమాండ్లను పరిష్కరించాలని నినదించారు. ఈ సందర్భంగా జూడ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హర్ష, గాంధీ జూడా యూనియన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.వంశీకృష్ణ మాట్లాడుతూ తమకు రెగ్యులర్ గా స్టైఫండ్ ఇవ్వాలని కోరారు. ఏపీ మెడికల్ స్టూడెంట్స్కు తెలంగాణ లో ఇస్తున్న 15 శాతం రిజర్వేషన్లను తక్షణమే తొలగించాలన్నారు. శిథిలావస్థలోని ప్రభుత్వ ఆసుపత్రుల భవనాలను తొలగించి, నూతన భవనాలను నిర్మించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని చెప్పారు. ఈరోజు ఎమర్జెన్సీ, ఐసియు విధుల్లో పాల్గొన్నామని,అవుట్ పేషంట్(ఓపీ) సేవలతో పాటు ఎలక్టివ్ సర్జరీలు, వార్డు డ్యూటీలను బహిష్కరించినట్లు చెప్పారు.

పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు

సికింద్రాబాద్, జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తూ ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చింది. ఈమేరకు ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ పృథ్వితేజ మాట్లాడుతూ రోజు రోజుకు ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానంగా మారుతుందన్నారు. మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందుల్లో చదువుకోవాల్సి వస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని విజ్ఞప్తి విద్య అందించాలని కోరారు. ఇష్టా రాజ్యంగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగుతున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాల ఆగడాలను అరికట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అక్రమ నిర్మాణాలను కూలుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

సికింద్రాబాద్,జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని సీతాఫల్ మండి, బౌద్ధ నగర్ డివిజన్ లలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలకు జీహెచ్ఎంసీ అధికారులు నడుం బిగించారు. నిబంధనలకు విరుద్ధంగా సీతాఫల్ మండి, బౌద్ధ నగర్ లలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ సర్కిల్ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ రజిత మాట్లాడుతూ జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలను కూల్చేశామని తెలిపారు. ఎవరైనా భవన నిర్మాణాలు చేపడితే నిబంధనలకు అనుగుణంగా నిర్మించుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూల్చివేతలలో సెక్షన్ ఆఫీసర్ సరిత, వార్డ్ టౌన్ ప్లానర్స్ ప్రకాష్, మౌనిక, చైన్ మెన్ లు నాగయ్య, ఆంజనేయులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్‌లు లబ్ధిదారులకు అందజేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం

సికింద్రాబాద్ జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): సీతఫల్ మండి లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూమ్ లు లబ్ధిదారులకు అందజేయాలని, బాబు జగ్జీవన్ రామ్, బి అర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు, మరియు ప్రతిష్ఠాపన అనుమతి కోరుతూ సోమవారం రోజు జిల్లా కలెక్టర్ అనుదీప్ ని కలిసి సీతాఫల్మండి కార్పొరేటర్ సామల హేమ వినతి పత్రం అందజేశారు. ఎన్నికల ముందు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ఎస్సి,ఎస్టి సంఘం వారికి ఇచ్చిన హామీ ప్రకారం బాబు జగ్జీవన్ రామ్ మరియు బి అర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు పద్మారావు చొరవ తీసుకుని ప్రతిష్ఠించడానికి అనుమతి కోరుతూ ప్రతిష్ఠాపన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. విగ్రహాల ప్రాంగణం చుట్టూ పచ్చదనాన్ని అభివృద్ధి చేయడంతో పాటు క్రమనిర్వహణ మరియు విగ్రహ అలంకరణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఈ లేఖలో ఉన్నాయని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సామల బి అర్ ఎస్ నాయకులు సాగర్,రవీందర్ పాల్గొన్నారు.

మేడారం అటవీ ప్రాంతంలోని భీం చిల్డ్రన్ హ్యాపీనెస్ సెంటర్‌ను సందర్శించిన ఓయూ రిజిస్టర్

సికింద్రాబాద్, జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): సమాజానికి దూరంగా అడవుల్లో జీవనం సాగిస్తున్న ఆదివాసి చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న భీమ్ చిల్డ్రెన్ హ్యాపినెస్ సెంటర్ ను ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ సందర్శించారు. అకడమిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ములుగు జిల్లా మేడారంకు సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న సారలమ్మ గుంపు ఆదివాసీ గూడెంలో పర్యటించారు. ఆదివాసీలు సంప్రదాయ నృత్యాలతో రిజిస్ట్రార్ కు ఘనస్వాగతం పలికారు. ఉస్మానియాలో చదువుకున్న విద్యార్థులు ఇస్రం సంతోష్ , నరేష్, శషిందర్ రెడ్డి, గుణమంతరావు ఇతర మిత్రులతో కలిసి నాలుగేళ్లుగా ఆదివాసి విద్యార్థులకోసం పాఠశాలలు ఏర్పాటు చేయటం.... వారికి సమాజం పట్ల ఉన్న బాధ్యతకు నిదర్శనమని అన్నారు. బి.సి.హెచ్.సి నాలుగో వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్. పి. లక్ష్మీనారాయణ నిర్వాహకులకు వ్యక్తిగతంగా 50 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. చదువుకు దూరంగా,చదువుకుందామన్నా అవకాశం లేని చిన్నారులను ప్రోత్సహించి ఉన్నత చదవులు చదివేందుకు ప్రోత్సహిస్తున్న సంతోష్ మిత్ర బృందాన్ని అభినందించారు. ప్రభుత్వం, పౌర సమాజం నుంచి అవసమరైన సహకారాన్ని తీసుకుని ఈ పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. దాదాపు 9 ఆదివాసీ గూడాల్లో పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రాథమిక విద్య అందజేసి, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా సంతోష్ రిజిస్ట్రార్ కు వివరించారు. నాలుగైదు కిలోమీటర్లు నడిచి చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న టీచర్లకు రిజిస్ట్రార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఓయూ పరిశోధక విద్యార్థులు హాజరయ్యారు.

మైలార్‌దేవ్‌పల్లిలో గంజాయి ముఠా వీరంగం

మైలార్‌దేవ్‌పల్లి: రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లిలో గంజాయి ముఠా వీరంగం సృష్టించింది. సెలూన్ షాప్‌లో షేవింగ్ చేసిన తర్వాత డబ్బులు అడిగిన నిర్వాహకుడిపై ఆ గ్యాంగ్ దాడికి పాల్పడింది. తమనే డబ్బు అడుగుతావా? అంటూ అతడిపై ముగ్గురు వ్యక్తులు విరుచుపడ్డారు. అనంతరం ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. అడ్డొచ్చిన స్థానికులపైనా దాడికి పాల్పడ్డారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఈలోపే గంజాయి ముఠా అక్కడి నుంచి పరారైంది. గంజాయి మత్తులో తమపైనా దాడి చేస్తున్నారని కాలనీ వాసులు తెలిపారు.

చిరుత కలకలంతో ప్రజల బెంబేలు!

ఆనవాళ్లను గుర్తించిన అటవీశాఖ అధికారులు

పాదముద్రలు చిరుతవా? లేక హైనావా? అనే సందేహం

ల్యాబ్‌కు పంపిన ఫారెస్ట్ అధికారులు

రెండు బోన్లు, పది కెమెరాలను ఏర్పాటు సిబ్బంది

శంషాబాద్ రూరల్:శంషాబాద్ మండల పరిధిలోని ఘాన్సిమియాగూడలో చిరుత కలకలంతో ప్రజలు బెంబెలెత్తిపోయారు. దాంతో సోమవారం జిల్లా ఫారెస్ట్ అధికారి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది మండల పరిధిలోని ఘాన్సిమియాగూడ, శంకరపురం పరిసరాల్లో చిరుత ఆనవాళ్ల(పాద ముద్రలు)ను గుర్తించారు. ఈ మేరకు రెండు బోన్లు, పది సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఘాన్సిమియాగూడ చెరువు వద్దకు చిరుత వచ్చిందని, దాని పాదముద్రలు గుర్తించామని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, ఆదివారం రాత్రి రెండు లేగదూడలను చంపిందని ఆయా గ్రామాల రైతులు తెలిపారు. అయితే, అసలు అది చిరుతనా? లేక హైనానా అనేది అధికారులకు అంతుచిక్కడం లేదు. ఘాన్సిమియాగూడ చెరువు వద్ద గుర్తించిన పాదముద్రల శాంపిళ్లను ల్యాబ్‌కు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో చిన్న వయస్సు గల చిరుత పులి పాదముద్రలు ఉన్నాయని, మరికొన్ని ప్రాంతాల్లో హైనా పాదముద్రలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఏదిఏమైనా శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపితే ఆ గుర్తులు చిరుతవా? హైనావా? అడవి పిల్లివా? అనేది తేలుతాయని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. రైతులు ఒంటరిగా పొలాల వద్దకు వెళ్లవద్దని, గుంపులు, గుంపులుగా వెళ్లాలని సూచించారు. త్వరలోనే మరిన్ని సీసీ కెమెరాలు, బోన్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గతంలో ఎయిర్‌పోర్టులో చిరుత పులిని పట్టుకున్నామని, ఒకవేళ ఇక్కడ కూడా చిరుత సంచరిస్తున్నట్లయితే త్వరలోనే బంధిస్తామని, సిబ్బంది గస్తీ తిరుగుతున్నారని చెప్పారు. చిరుత ఎవరికి కనిపించినా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. మంగళవారం మరిన్ని బోన్లు ఏర్పాటు చేస్తామని వారు చెప్పారు.

కుత్బుల్లాపూర్‌లో భారీగా గంజాయి పట్టివేత

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భారీగా గంజాయిని పట్టుకున్నారు. బాచుపల్లి ఎక్స్‌రోడ్డులో గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారించారు. వారి దగ్గర మొదటగా 4 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వారు ఇచ్చిన సమాచారంతో ఖాజీపల్లిలోని స్థావరంలో సోదాలు చేశారు. అక్కడ దాచిన 76 కేజీల గంజాయి, 2 ఆటోలు, 1 బైక్ , 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 80 కేజీల విలువ చేసే రూ. 22 లక్షల వరకు సరుకు ఉంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిరణ్ వెల్లడించారు.

పబ్లిసిటీ కోసమే మంత్రిపై కౌశిక్ రెడ్డి ఆరోపణలు

పొన్నం ప్రభాకర్ ఉద్యమ నాయకుడు కౌశిక్ రెడ్డి ఉద్యమ ద్రోహి

మంత్రిపై ఎన్ని విమర్శలు చేసిన ఆకాశం మీద ఉమ్మినట్టే

ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తాం

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితేల ప్రణవ్

హుజూరాబాద్ జూన్ 24 (వాయిస్ టుడే): బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఉద్యోగాల పేరా, ఇసుక మాఫియా, రైస్ మిల్లర్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారని, దానికి సంబంధించిన పూర్తి ఆధారాలతో మంగళవారం ఉదయం 11 గంటలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని చెల్పూర్ ఆంజనేయస్వామి వద్దకు వస్తున్నామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కూడా డబ్బులు తీసుకోలేదని వచ్చి ప్రమాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ సవాల్ విసిరారు. సోమవారం హుజరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి కి హుజురాబాద్ నియోజకవర్గం లో పబ్లిసిటీ కోసమే మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఫై యాష్ స్కాంలో గతంలోనే కౌశిక్ రెడ్డికి సమాధానం చెప్పామని, ఇప్పటికైనా ఆధారాలు ఉంటే తీసుకొని రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఫై యాష్ రవాణాలో స్కామ్ జరిగి ఉంటే ఆధారాలు మీడియా ముందుకు తీసుకురావాలి తప్పా ఆధారాలు లేకుండా నిందలు వేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పొన్నం ప్రభాకర్ ఉద్యమ నాయకుడని కౌశిక్ రెడ్డి ఉద్యమ ద్రోహి అని అన్నారు. ఫై యాష్ విషయంలో రోడ్డు హైవే అథారిటీ వాళ్లు టెండర్ చేసి మరి రవాణా కొనసాగిస్తున్నారని అన్నారు. నిజంగా ఓవర్ లోడ్ తో వెళితే ఎన్టీపీసీ వద్దకు వెళ్లి అధికారులను నిలదీయాలి తప్పా ఏ సంబంధం లేని మంత్రిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పిన అబద్ధమే అవుతుంది తప్ప నిజం కాదన్నారు. కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎన్ని విమర్శలు చేసిన ఆకాశం మీద ఉమ్మినట్టే అవుతుందన్నారు. ఫై యాష్ విషయంలో ఎన్ టి పి సి కూడా పూర్తి ఆధారాలు ఇచ్చిందని, ఫైయాష్ తరలింపు కూడా గైడ్లైన్స్ ప్రకారమే నడుస్తుందని వివరణ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వ అధికారులను బ్లాక్ బుక్ ఉందని బెదిరిస్తున్నారని, మొన్నటిదాకా రేట్ బుక్ అన్నారని ఇప్పుడు బ్లాక్ బుక్ అంటున్నారని ఇక మీద పింక్ బుక్కు కూడా దగ్గర పెట్టుకోమని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బిఆర్ఎస్ నుంచి వెళ్లిన ఎమ్మెల్యేను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మా ఎమ్మెల్యేల చిట్టా కూడా ఉందని భవిష్యత్తులో వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతి చిట్టా ఏమైనా తెలిస్తే కౌశిక్ రెడ్డి పింక్ బుక్కులో రాసుకొని ఇస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇచ్చి చర్యలకు ఆదేశించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నామని ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చి తీర్చమని ధీమా వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణంతో పాటు గ్యాస్ సబ్సిడీ ఉచిత కరెంటును అందిస్తున్నామని అన్నారు. రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రుణమాఫీ అతి త్వరలోనే చేస్తున్నామని రుణమాఫీ ఒక చరిత్ర అవుతుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, సొల్లు బాబు, పూదరి రేణుక శివ, వేముల పుష్పలత, కొలిపాకా శంకర్, అఫ్సర్, తవుటం రవీందర్, కొల్లూరి కిరణ్, పుల్లూరు సదానందం, గుడెపు సారంగా పాణి, సాహెబ్ హుసేన్, సుశీల, రాధ, లావణ్య, దేశిని బలయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులుకు నవధాన్యాలు మరియు పచ్చిరొట్ట ఎరువుల వాడకం పై అవగాహన కార్యక్రమం

సైదాపూర్(వాయిస్ టుడే): సైదాపూర్ మండలం రామచంద్రాపూర్ గ్రామంలొ డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ – నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన చేసి, సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి .యు మేనేజర్ సింధు, దమయంతి మాట్లాడుతూ వేసవిలో పెసర, బబ్బేర, మినుములు, మొక్కజొన్న, గోధుమలు, రాగులు, సజ్జలు, జొన్నలు, శనగలు, పిల్లి పెసర పెసర, జీలుగు మొదలైన నవధాన్య మరియు పచ్చి రొట్టఎరువులు దుక్కిలో చల్లుకొని రెండు,మూడు నీటి తడులు ఇచ్చి 45 రోజుల వయసులో పూత దశలో వాటిని భూమిలో కలియదన్నాలి. దీనివల్ల భూమిలో సూక్ష్మ పోషకాల లోపం తగ్గి రైతులు ఏ పంటలు వేసుకున్న వాటిలొ పోషక లోపాలు లేకుండా ఉంటాయి. పప్పు జాతి పంటల వేర్లలోని బోడిపల్లి వల్ల నత్రజని స్థిరీకరణ జరుగును. దీనివల్ల రైతులు నత్రజని వాడకం తగ్గి పెట్టుబడి కూడా తగ్గించుకోవచ్చును. నవధాన్య లేదా పచ్చి రొట్ట ఎరువులను భూమిలో కలియ దున్నడం వల్ల భూసారం పెరిగి, సూక్ష్మజీవులు అభివృద్ధి జరిగి, తేమ కలిగి ఉండును. అలాగే ఏ పంట వేసుకున్న అధిక దిగుబడులు వస్తాయని, దీనివల్ల రైతులు ఎరువులను తగ్గించుకోవచ్చును. అధిక పురుగు మందులు వాడడం వలన రైతులకు పెట్టుబడి పెరిగి పర్యావరణ కలుషితం కూడా ఎక్కువ అవుతుంది. అలాగే పంటకాలం అయిన తర్వాత పత్తిని తీసేసి పంట మార్పిడి చేసుకోవాలి .ఎండాకాలంలో లోతు దుక్కులు చేసుకోవాలనీ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది విష్ణువు,రమేష్,సాయి కిరణ్,తిరుపతి , శ్రీనివాస్, సోనీ, మమత, రజిత మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

ఎం ఈ ఓ చేతుల మీదుగా నోట్ బుక్‌ల పంపిణీ

జమ్మికుంట జూన్ 24 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ పాఠశాలలో నిర్వహించిన ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలకు హాజరైన 100 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డబ్బు లేనిది అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేని నేటి సమాజంలో తక్కువ ఫీజులతో, విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తూ సమాజ సేవ చేస్తున్న గార్డియన్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ నూతన పోకడలకు హంగులు ఆర్భాటాలకు వెళ్లి అనవసరమైన వృధా ఖర్చులు చేస్తూ ఆర్థికంగా నష్టపోవద్దని ఇటువంటి సేవ దృక్పథంతో నడుస్తున్న సంస్థలలో చేరి మంచి వసతులు పొందాలని తెలిపారు. ఆఫీస్ పరంగా ఎటువంటి సహాయ సహకారాలు ఐనా పాఠశాలకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా పాఠశాలకు విచ్చేసిన మండల విద్యాధికారిని ఫౌండేషన్ కోఆర్డినేటర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహితి ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకూస్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కిన బీజేవైఎం... ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చేతి గుర్తు పార్టీ అధికారంలోకి వచ్చి నిరుద్యోగులకు మొండి చేయి చూపిస్తుంది

నిరుద్యోగుల విషయంలో నాటి బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదు

నిరుద్యోగుల కోసం గలమెత్తిన బీజేవైఎం రాష్ట్ర నాయకుల పై దాడి చేయడం అమానుషం

బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్

కరీంనగర్ జూన్ 24(వాయిస్ టుడే)నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ నగరంలోని తెలంగాణ చౌక్ లో ఆందోళన చేపట్టింది. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ సర్కార్ అవలంబిస్తున్న వైఖరిని నిర్వహిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పట్ల ముసలి కన్నీరు కార్చిందని, నిరుద్యోగులకు చేయూత నిస్తామని నేడు మొండి చేయి ఇచ్చిందని ఆయన విమర్శించారు. నిరుద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. గత పది ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని, అందుకే ఆ ప్రభుత్వానికి నిరుద్యోగులు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలకు గడిచిన నిరుద్యోగుల ఏ ఒక్క సమస్యలను పరిష్కరించలేదని, నిరుద్యోగులకు ప్రతినెల అందిస్తామన్న భృతి నేటికీ ఇవ్వలేకపోయిందన్నారు. లోగడ రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదన్నారు. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రధానంగా గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని,

25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నీ నిర్వహించాలని, జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గల మెత్తిన బీజేవైఎం నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం దాడి చేయించడం అమానుషమని, దీన్ని బీజేవైఎం జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశి, ఉపాధ్యక్షులు గుండరాపు సంపత్,అజయ్,తోట సాయి, అనిల్, ఇసపెల్లి మహేష్, ముత్చునూరు హరీష్ ,ఎడ్ల ప్రసన్న,శివ రెడ్డి, నాగసముద్రాల ప్రవీణ్, మునిగంటి కుమార్, ఉప్పరాపెల్లి శ్రీనివాస్ , పొన్నాల రాము,కుకట్ల రమేష్,శ్రీమంతుల అక్షయ్, సతీష్,వినయ్,ఎడ్ల సాగర్ ,వెంకటేష్, కిరణ్,సాయి చందు, ప్రవీణ్, అరవింద్, భారత్,నరేష్, శ్రీనివాస్ నాయక్, తణుకు సాయి,వెంకటేష్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు..టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహిం చాలని, జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

డంప్ యార్డ్ ను తొలగించండి.. కోతి రాంపూర్ ప్రజలను కాపాడండి

రాంపూర్ లోని భూములను కాపాడండి.

అక్రమ భూ రిజిస్ట్రేషన్ లపై చర్యలు తీసుకోండి.

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తో కోతి రాంపూర్ వాసులు.

కరీంనగర్ జూన్ 24(వాయిస్ టుడే)కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ లోని బైపాస్ రోడ్లో ఉన్న డంపు యార్డును శాశ్వతముగా తొలగించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు కోతి రాంపూర్ వాసులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు సమస్యను విన్నవించి, డంపు యార్డు తో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని న్యాయం చేసి , కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ప్రధానంగా నగరపాలక సంస్థలోనీ దాదాపు 60 డివిజన్లకు సంబంధించిన చెత్తను ఇక్కడి ప్రాంతానికితరలిస్తున్నారని, జంతు వ్యర్థాలను , కళేబరాలను విచ్చలవిడిగా ఇక్కడి ప్రాంతంలో పారవేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా డంపు యార్డు చుట్టూ విస్తరించి ఉన్న పలు వాడలు, కోతి రాంపూర్ ప్రజానీకం దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పూర్తిగా ఇక్కడి ప్రాంతాలు తీవ్ర దుర్గంధభరితంగామారుతున్నాయన్నారు. డంపు యార్డ్ చెత్త చెదారం, జంతు కళేబరాలు, హాస్పిటల్ వ్యర్థాల వల్ల స్థానిక ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, చెత్తాచెదారాన్ని కాల్చిన పొగ వల్ల ఇక్కడి ప్రజలకు శ్వాస కోస సమస్యలతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. . ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలో వేస్తున్న జంతు కళేబరాల వల్ల భరించలేని దుర్వాసన వస్తుందని, జంతు కళేబరాలను విచ్చలవిడిగా వేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు అలాగే రాంపూర్ పరిధిలో విలువైన భూములు కబ్జాకు గురవుతున్నాయని, అధికార బలంతో తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించి, సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి 9వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ ఫిర్యాదు చేశారు. తొమ్మిదో డివిజన్లో జరుగుతున్న అక్రమ భూ దందాలపై, రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరపాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

వేములవాడలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

బిఆర్ యస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్..

కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు పాల్పడుతుంది..

పోలీసులతో తమ శాంతియుత నిరసన కార్యక్రమాలను ప్రభుత్వం ఆడుకుంటుంది..

కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో తెలంగాణ సమాజమే తగిన బుద్ధి చెబుతుంది..

దిష్టిబొమ్మ దగ్ధం "పట్టణ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ తీవ్ర విమర్శలు..

వేములవాడ,జూన్ 24, వాయిస్ టుడే న్యూస్ : కన్నతల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఉన్నత పదవులు అనుభవించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటు అని వేములవాడ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, పట్టణ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం పట్టణంలోని తెలంగాణ చౌకు వద్ద ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు దిష్టిబొమ్మ దగ్ధం అడ్డుకునే ప్రయత్నం చేశారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను చేపడితే పోలీసులను పెట్టి అడ్డుకోవడం నీచ రాజకీయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని నిమ్మశెట్టి విజయ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.సి.డెవలప్ మెంట్ డిప్యూటీ డైరెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వెన్న రాజమల్లయ్య

కరీంనగర్ జూన్ 24(వాయిస్ టుడే)షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన ఎండి హమీద్ పిసిసి ఎస్సి సెల్ సీనియర్ వైస్ చైర్మన్ వెన్న రాజ మల్లయ్య నేడు కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పదోన్నతి పొందిన హమీద్ నేతృత్వంలో దళిత కులానికి చెందిన చెందిన విద్యార్థులకు శ్రామికులకు రైతులకు మెరుగైన ఫలితాలు రావాలని ఉజ్వల భవిష్యత్తు కోసం మంచి నిర్ణయాలు తీసుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపినారు.

బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రాజును పరామర్శించిన మాజీ ఫ్యామిలీ వెల్ఫేర్ చేర్మెన్

ఇందూరు, జూన్24, వాయిస్ టుడే ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలేపు రాజు తండ్రి గత వారం రోజులు క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. సోమవారం మాజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, మాజీ ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్పర్సన్ డా.మధు శేఖర్ ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లోని భాజపా అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు ఇంటికి వెళ్లి ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజు తండ్రి చిన్నారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మాజీ ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్పర్సన్ డా.మధు శేఖర్ ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. డా. మధు శేఖర్ వెంట కలిగోట గంగాధర్, బెన్కి నారాయణ, హెచ్ పి గ్యాస్ నరేందర్, జనగామ బాలు, రమేష్ తదితరులు పరామర్శించారు.

విద్యను వ్యాపారం చేయొద్దు

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యను వ్యాపారం చేస్తూ, తెలంగాణలో విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయకపోవడం

మండలంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాలను తనిఖీ చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, మామూళ్లకు కక్కుర్తి పడిన విద్యాధికారులు

రాష్ట్రంలో ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు నియంత్రణ చట్టం లేకపోవడం సిగ్గుచేటు, కొంతమంది సిబిఎస్ సిలబస్ పేరుతో దోపిడి

దీనిపై అధికారులు వెంటనే స్పందించాలని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ డిమాండ్

జమ్మికుంట జూన్ 24(వాయిస్ టుడే): ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న అక్రమ ఫీజు వసూళ్లపై, సెంట్రల్ సిలబస్ పేరుతో ఫీజుల దోపిడీ అనే అనేక అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధానాలు మార్పు రావాలని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వసతులను మరియు ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ లు జరపాలని అధికారులకు కోరుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రైవేట్ పాఠశాలలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురాకపోవడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో విద్యను వ్యాపారంగా చేశారని మండిపడ్డారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాల ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని లేదంటే మండలంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి దొంతుల రాజకుమార్, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్, దేవులపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చల్ల హరి శంకర్ నియామకం

కరీంనగర్ జూన్ 24(వాయిస్ టుడే)ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కరీంనగర్ జిల్లా మంకమ్మ తోటకు చెందిన చల్ల హరి శంకర్ ను సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు సిటీలో 29 రాష్ట్రాల కాపు సంఘాలు వివిధ పేర్లతో వివిధ హోదాలో ఉన్న అధ్యక్షులు హాజరై కుమార కృప అతిథి గృహము లో ముఖ్య సమావేశము నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగినది. తెలంగాణ నుండి ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక నేషనల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తెలంగాణ నుండి చల్ల హరి శంకర్ కు ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక జాతీయ చైర్మన్ టి. వేణుగోపాల్ నాయుడు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాపుల ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మంత్రులు ఎంపీలు రాజ్యసభ సభ్యులు లోకసభ సభ్యులు కేంద్ర మంత్రులను బెంగళూరు వేదిక ద్వారా రెండు మాసాలలో సన్మానించుకొని కాపులందరినీ ఒక తాటి మీదికి తీసుకువచ్చి కాపులందరూ ఆర్థికంగా రాజకీయంగా బలపడే విధంగా కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు. రాబోయే రోజుల్లో మున్నూరు కాపులు అందరినీ సంఘటిత పరిచి ఒకే తాటిపైకి తీసుకొచ్చి చైతన్య శిబిరాలు నిర్వహించి మున్నూరు కాపులను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. తన నియమకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

వరంగల్ ఎంజిఎం ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ల ధర్నా

వరంగల్ (వాయిస్ టుడే) జూన్ 24 వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలోని గాంధీ విగ్రహం వద్ద గ్రీన్ ఛానల్లో భాగంగా జూనియర్ డాక్టర్లకు అందించే ప్రతి నెల వేతనం ఏ నెల వేతనం ఆనెల అందే విధంగా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు. ప్రధానమైన 8 డిమాండ్లను రోడ్లు, విశ్వవిద్యాలయాలయంతో పాటు మౌలిక సదుపాయాలు ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే అత్యవసర సేవలు కూడా నిలిపివేస్తామని జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు.

ఇచ్చిన హామీలను మరిచి పబ్బం గడుపుతున్న హుజురాబాద్ ఎం ఎల్ ఏ

జమ్మికుంట జూన్ 24 (వాయిస్ టుడే): జమ్మికుంట జడ్పిటిసి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి బూడిద పంచాయితీ ముందు పెట్టుకొని పబ్బం గడుపుతున్నాడని గత ఎన్నికల సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిస్తే 1000 కోట్ల రూపాయలు తీసుకువచ్చి హుజూరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చాడని గుర్తు చేశారు. హామీలన్నీ గాలికి వదిలేసి కేవలం తెలంగాణ భవన్ ఖాళీగా ఉందని అక్కడ ప్రెస్ మీట్ లు పెట్టడం తప్ప హుజురాబాద్ కు చేసేది ఏం లేదని హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు 10 లక్షల రూపాయలకు కింద కొంతమంది లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మాత్రమే వచ్చాయని ఎన్నిసార్లు దళిత బంధు లబ్ధిదారులు అధికారులకు, నాయకులకు విన్నవించుకున్నప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం, హుజురాబాద్ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ డబుల్ బెడ్ రూమ్ పథకం కింద హుజురాబాద్ పట్టణంలో జమ్మికుంట పట్టణంలో కమలాపూర్, డబల్ బెడ్ రూమ్ నిర్మాణం చేశారని వాటిని ఇంతవరకు కూడా నిరుపేద కుటుంబాలకు కేటాయించకుండా చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో అప్పటి ఎమ్మెల్సీ ఇప్పుడున్న హుజురాబాద్ ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాదారులకు ఇండ్ల స్థలం కేటాయించినప్పటికీ కూడా లబ్ధిదారులకు చేరలేదని వారు గుర్తు చేశారు.

ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఎమ్మెల్సీ లో కిక్కు లేదని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చిన కౌశిక్ రెడ్డి కేవలం ప్రెస్ మీట్ లకే పరిమితమయ్యారని గత ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులు కల్యాణ లక్ష్మి చెక్కులు పంచడంలో తప్ప గతంలో చేసింది ఏమీ లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఈ సందర్భంగా జెడ్పిటిసి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కేవలం బూడిద పంచాయతీ ముందేసుకుని పబ్బం గడుపుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ ప్రజా సమస్యలను పట్టించుకోవాలని కాంగ్రెస్ నాయకులు చిత్తశుద్ధి ఉంటే దళిత బంధు రెండో విడత పథకం విడుదల చేయించాలని వారిని సూటిగా ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పైన స్పందించాలి తప్ప వ్యక్తిగత ఆరోపణ చేసుకొని ప్రజా సమస్యలను గాలికి వదిలేయడం కరెక్ట్ కాదని హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలు స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు పట్టించుకోవాలని ఈ నియోజకవర్గంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు పేదలకు పంచాలని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలు రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు

ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ ఫలితాలలో "అల్ఫోర్స్" సంచలనం

కరీంనగర్ జూన్ 24(వాయిస్ టుడే)ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులతో అఖండ విజయం సాధించారు. బై.పి.సి. విభాగంలో జె. అంజన 440 మార్కులకు గాను 439 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో (స్టేట్ ఫస్ట్) నిలిచింది. ఎం పి సి విభాగంలో 30 మంది విద్యార్థులు 470 మార్కులకు 468 మార్కులతో చారిత్రాత్మక విజయం సాధించారు. ఇంతేకాకుండా 81 మంది విద్యార్థులు 467 మార్కులు మరియు 131 మంది విద్యార్థులు 466 మార్కులతో సంచలనం సృష్టించారు. అనేక మంది విద్యార్థులు 465 మార్కులు సాధించడం విశేషం. బై.పి.సి విభాగంలో స్టేట్ ఫస్ట్ మార్కులు సాధించడంతో పాటు 4 గురు విద్యార్థులు 438 మార్కులు, 14 మంది విద్యార్థులు 437 మార్కులు 34 మంది విద్యార్థులు 436 మార్కులు సాధించారు. ఎంఈసి విభాగంలో టి. అఖిల్, వి. రిషిత యం. శ్రీవల్లికాపటేల్ 500 మార్కులకు 494 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు సీ.ఈ.సీ. విభాగంలో బి. గ్రీష్మ మరియు సిహెచ్. నిఖిత 500 మార్కులకు గాను 494 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు. అన్ని విభాగాలలో అత్యద్భుత ఫలితాలు సాధించడం అల్ఫోర్కు మాత్రమే సాధ్యమని అని అల్ఫోర్స్ విద్యాసంస్థలు చైర్మన్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ విద్యార్థుల ఆహార్నిశల కృషివలన ఇంతటి ఘనవిజయం సాధ్యమైందని అన్నారు. ఇంటర్ అడ్వాన్స్డ్ సప్టమెంటరీ ఫలితాలలో అద్భుత మార్కులు సాధించిన మా అల్ఫోర్స్ అణీముత్యాలను తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందిస్తూన్నాను ఇంతటి విజయానికి తోడ్పడిన అల్ఫోర్స్ అధ్యాపక అధ్యాపకేతర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తాడిచెట్టు పైనుంచి పడ్డ గీతా కార్మికుని మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ముత్యం శంకర్ గౌడ్

కరీంనగర్ జూన్ 24(వాయిస్ టుడే)సోమవారం రోజున సాయంత్రం ఐదున్నర గంటలకు కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామానికి చెందిన బత్తిని చంద్రయ్య గౌడ్ తాడిచెట్టు పైనుంచి కిందపడి చనిపోవడం జరిగిందని ఆయన మృతి పట్ల సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు పరశురాం గౌడ్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ప్రతిరోజు ఒక గీత కార్మికుడికి గాయాలు అవుతున్నాయని అనేక ఇబ్బందులు పడుతున్నారని గీత కార్మికుల జీవనం దినదిన గండంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన బత్తిని సత్తయ్య గౌడ్ కుటుంబం చాలా పేద కుటుంబమని వీరి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం గీత కార్మికులకు వెంటనే సేఫ్టీమోకులు అందిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చని ఆయన తెలిపారు. వెంటనే సత్తయ్య గౌడ్ కుటుంబానికి ఎక్సిగేషన్ ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు.

మా కాలనీ సమస్య లను పరిష్కరించండి... మహాప్రభో

– గ్రీవెన్స్ లో కమిషనర్‌కు శ్రీ వినాయక కాలనీ వాసుల వినతి

వరంగల్ జూన్ 24 (వాయిస్ టుడే) గ్రేటర్ వరంగల్ నగరంలోని ఖమ్మం రోడ్ లో గల 43వ డివిజన్ శ్రీ వినాయక కాలనీ నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు విన్నవించారు. ఈ మేరకు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో సోమవారం గ్రీవెన్స్ లో కాలనీ సమస్య లపై వినతి పత్రం సమర్పించారు. కాలనీ ఏర్పడి సుమారు 20 సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు కాలనీలో అంతర్గత రోడ్లు సైడ్ కాలువలు లేక మురుగు నీరు తో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ కు వివరించారు. కాలనీలోని మూడో నెంబర్ రోడ్డులో మరి పరిస్థితులు దారుణంగా ఉన్నాయని తెలిపారు. మట్టి రోడ్లు, రోడ్డుపై గుంతలు మురుగునీరు చేరి దోమలు దుర్వాసన వల్ల కాలనీవాసులు అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. గతంలో చాలాసార్లు సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు సమస్యలు తెలియజేసిన ఇంతవరకు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని కాలనీవాసులు కమిషనర్ వద్ద ఆవేదన వెల్లబోసుకున్నారు. కాలనీలో కొన్ని రోడ్లు కంకర తేలిన రోడ్లతో నడవడానికి చాలా కష్టంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా తమ కాలనీ సమస్యలు పరిష్కరించి కాలనీలో ప్రాథమిక మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు, అడిగి చెర్ల శివకుమార్, సూరం బాల వేణు, మడత భాస్కర్, గుజ్జ సోమేశ్వరరావు, గంగు నాయక్, కోడూరి కరుణాకర్, చక్రవర్తుల శ్రీనివాస్, దంతూరి నర్సయ్య, గాజుల కుమారస్వామి, జినుగు సమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి సర్వే నెం. 42 పార్కు స్థలాన్ని కాపాడమని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాలరాజు గౌడ్

వాయిస్ టుడే న్యూస్, జూన్ 24 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సర్వే నెంబర్ 42 లో 1979లో చేసిన లేఅవుట్ లోని భరత్ పురి కాలనీ (ఎస్వీఎం గ్రాండ్ హోటల్ వెనక)పెద్ద బావిని పూడ్చిన స్థలాన్ని పార్కు కింద కేటాయించిన స్థలంలో పార్క్ సూచిక బోర్డు ను నాటి మేడిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేశారని.కాలక్రమేణా భూముల విలువ పెరగడంతో పార్కు స్థలాలపై కబ్జాకోర్ల కన్నుబడి భూ దళారుల మాయజాలంతో అన్యాక్రాంతమవుతున్నాయని, ప్రస్తుతం కార్పొరేషన్ గా మారిన నేపథ్యంలో భవిష్యత్ తరాలకు కావలసిన మౌలిక అవసరాలకు ప్రభుత్వ, పార్కు స్థలాలు ఎంతో అవసరమని వాటిని కాపాడవలసిన బాధ్యత మున్సిపల్ అధికారులు, పాలక మండలి పై ఉందని మాజీ వార్డ్ మెంబర్ పల్లె బాలరాజు గౌడ్ అన్నారు. సోమవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో మేడిపల్లి సర్వే నెం.42 భరత్ పూరి కాలనీ లోని పార్కు స్థలాన్ని కాపాడి ఫెన్సింగ్ వేయించాలని కమిషనర్ కు పల్లె బాలరాజు గౌడ్ ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు.

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మ దహనం

పెద్దపల్లి జిల్లా: జూన్. 24 (వాయిస్ టుడే) గోదావరిఖని: స్థానిక చివరస్తలో మాజీ ఎమ్మెల్యే కోరుకొంటి చందర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జగిత్యాల నియోజకవర్గానికి చెందిన డాక్టర్ సంజయ్ కుమార్ గెలుపు కోసం గులాబీ కండువా, బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో కృషిచేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే... స్వార్థ రాజకీయాల కోసం ప్రలోభాలకు లొంగి కాంగ్రెస్ పార్టీలో చేరడంపై రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయంపై వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్,దాసరి ఉష లు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీ మీద ఉన్న గౌరవంతో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై నమ్మకంతో ప్రజలు గులాబీ పార్టీని జగిత్యాల నియోజకవర్గం నుండి ఆదరించి సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. గెలిచిన పార్టీకి రాజీనామా చేయకుండా కాంగ్రెస్ పార్టీలోకి ఎలా వెళ్తారని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తీసుకున్న మూర?త్వపు నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని వారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి సంజయ్ కుమార్ ఇంటిని ముట్టడిస్తామని ఆయనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

అంగన్‌వాడీ పాఠశాలల పరిస్థితులను ప్రభుత్వానికి నివేదిస్తా

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్

వాయిస్ టుడే న్యూస్ సిరిసిల్ల జిల్లా జూన్ 24: అంగన్ వాడీ కేంద్రాలలో సరిగా వసతులు లేని సెంటర్ లలో అంగన్ వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక మాజీ ఎంపీటీసీ,కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ అడిగి తెలుసుకున్నారు.ఇందులో భాగంగా కిషన్ దాస్ పేట లో గల కవిత అనే అంగన్ వాడీ టీచర్ కు సొంత అంగన్ వాడీ భవనం లేదని,సునిత అనే అంగన్ వాడీ టీచర్ కు సంబంధించిన అంగన్ వాడీ కేంద్రం నిర్మాణ దశలో ఉందని,ఇంకా ఎలక్రికల్ వర్క్ పెండింగ్ లో ఉందని చెప్పగా కాంట్రాక్టర్ తో మాట్లాడి పూర్తి చేస్తానని అన్నారు. కృష్ణ వేణి అనే టీచర్ కు అంగన్ వాడీ కి సంబంధించి స్వంత భవనం ఉన్నప్పటికీ కరెంట్ కనెక్షన్ లేదని చెప్పగా విద్యుత్ మీటర్ ఇప్పిస్తానని చెప్పడం జరిగింది.అలాగే పాత గ్రంధాలయం నుండీ ఆంగన్ వాడీ కేంద్రం వరకు సీసీ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తానని అన్నారు.బాల్ నరసమ్మ కు సంబంధించిన అంగన్ వాడీ కేంద్రం మొదటి బై పాస్ లో నిర్మాణం పూర్తి అయ్యిందని ఎలక్ట్రికల్ పనులు పూర్తి కాలేదని సదరు కాంట్రాక్టర్ కు చెప్పి ఇట్టి పనులు పూర్తి చేయిస్తానని బాలరాజు యాదవ్ అన్నారు.నేవూరి నర్మద, మల్లారపు అరుణ లకు సంబంధించి ఎల్లారెడ్డి పేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు అంగన్ వాడీ కేంద్రాలు నిర్మాణం పూర్తి అయ్యింది.కానీ మూత్రశాలలు నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీ పక్కన గల మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ జరుగుతుందని త్వరలోనే మన పెద్ద బడి లో పూర్తి అయి ఉందని రెండు మూత్రశాలల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ను కోరుతానని ఒగ్గు బాలరాజు యాదవ్ అన్నారు. సులోచన అనే అంగన్ వాడీ టీచర్ కు సంబంధించి అంగన్ వాడీ కేంద్రంలో మూత్రశాలల తలుపులు సరిగా లేవని సెంటర్లో ఉన్న తరగతి గదులలో ఉన్న ఫ్లోరింగ్ రిపేర్ చేయించాలని చెప్పగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని అన్నారు.బాల్ నరసమ్మ అనే అంగన్ వాడీ టీచర్ కు సంబంధించి సొంత భవనం నిర్మాణంలో ఉందని అందులో ఎలక్ట్రికల్ పని పూర్తి చేయిస్తానని బాలరాజు యాదవ్ అన్నారు. మూత్ర శాలల నిర్మాణం లేక ఎంపిపీఎస్ పాఠశాలలో కొనసాగుతున్న అంగన్ వాడీ కేంద్రం లకు మూత్రశాలలు నిర్మింపజేసి ఈ రెండు అంగన్ వాడీ కేంద్రం లను స్వంత భవనంలోకి తరలించాలని అన్నారు.ఈ ప్రభుత్వ పాఠశాలను గ్రామ మహిళ సంఘాల కార్యక్రమాల కోసం గ్రామ మహిళా సమైక్య భవన్ కోసం వినియోగించుకునేలా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతానని ఒగ్గు బాలరాజు యాదవ్ అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బుచ్చి లింగు సంతోష్ గౌడ్, పెద్దమ్మల నర్సింలు, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్,నాగుల విక్రం గౌడ్ అన్నారు.

ప్రైవేట్ డిగ్రీ కళాశాలల ఫీజు-రియంబర్స్ మెంట్ బకాయిలు టిజి-రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చెయ్యాలని ప్రజా వాణిలో కలెక్టర్‌కి విన్నతి పత్రం

అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి,ట్రెజరీ-వేణుమాధవ్,ప్రధాన కార్యదర్శి ఎం ప్రభాకర్ రెడ్డి,

తొర్రూర్ జూన్ 24 వాయిస్ టూడే: జిల్లా కలెక్టర్-మహబూబాబాద్ జిల్లా గారి కి ప్రజా వాణి కార్యక్రమం ద్వార విన్న వించు కునేది ఏమనగా,మేము మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాల ల తరఫున మీ దృష్టి కి తీసుకు వచ్చే విషయం ఏమనగా,రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలు గా 2021-22,2022-23,2023-24 మాకు ఇవ్వ వలసిన ఫీజు రియంబర్స్ మెంట్ మొత్తాల ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయక పోవడం వల్ల మాకు కళాశాల నిర్వహణ భారం గా మారినది గత సంవత్సరం ప్రభుత్వం కొన్ని నిధులు విడుదల చేసి ట్రెజరీ ద్వార టోకెన్ లు ఇచ్చిన ఇంత వరకు ఆ టోకెన్ ల డబ్బులు విడుదల కాక పోవడం వల్ల కళాశాల ల నిర్వహణ కోసం తీసు కున్న అప్పులు,వడ్డీ లు, అధ్యాపకుల జీతాలు,కళాశాల భవనాల అద్దెలు చెల్లించడం లో యాజమాన్యాలు తీవ్రమైన ఆర్థిక సమస్యల తో ఇబ్బందులు పడుతున్నాం.కావున మీరు మా ఆర్థిక పరిస్థితి ని దృష్టి లో ఉంచు కొని మా జిల్లా ప్రధాన అధికారి గా ప్రభుత్వం దృష్టి కి మా సమస్య ను తీసుకు వెళ్లి నిధులు విడుదల చేయించ గలరని మనవి.ప్రస్తుతం డిగ్రీ 3 వ సంవత్సరం పూర్తి చేసు కున్న విద్యార్థుల కు చెందిన 3 సంవత్సరాల ఫీజు (2021-2022 బీ2022-23,2023-24) ఇంకనూ రాలేదు,ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేసే వరకు మన జిల్లా ప్రధాన అధికారి గా ఆ విద్యార్థుల నుండి ఫీజు వసూలు చేసు కునే అవకాశం మాకు కల్పించి మమ్మల్ని ఆదు కోగలరని,ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ వారి మనవి.ధన్యవాదముల తో తెలియ చేశారు.

ప్రజావాణితో విజ్ఞప్తులు స్వీకరించిన కమీషనర్ త్రిలేశ్వర్ రావు

వాయిస్ టుడే న్యూస్, జూన్ 24 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ త్రిలేశ్వర్ రావు ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. సుమారు 33 అర్జీలు అందాయని అధికారులు తెలిపారు. ప్రజా వాణిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే ధ్యేయంగా తాము పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి,ఏఈ భిక్షపతి, టిపిఓ అలీ పాష తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

కోదాడ ,జూన్24 (వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ నియోజకవర్గంలో అన్ని గ్రామాల పరిధిలో ఉన్న. వివిధ రకాల ప్రభుత్వ భూములను. కాపాడాలని తహసిల్దార్ కు. వినతి పత్రం అందజేసిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. మునగాల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా. మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. కొన్ని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని. తహసీల్దార్ ఆంజనేయులు కి సమర్పించారు. ఈ సందర్భంగా. సత్యనారాయణ మాట్లాడుతూ. మండల పరిధిలో. అన్ని గ్రామాలలో ఉన్న. వివిధ దేవాలయాల భూములు. వక్ఫ్ బోర్డు భూములు. చెరువు శిఖాలు గ్రామ కంఠం భూములు. అసైన్డ్ భూములతో పాటు. వివిధ రకాల ప్రభుత్వ భూములను సర్వే చేపించి హద్దురాళ్లను ఏర్పాటు చేసి. ఆయా భూముల వద్ద. సర్వే నెంబర్లు. విస్తీర్ణంతో సహా. సూచిక బోర్డులను ఏర్పాటు చేసి. ఆయా గ్రామ పంచాయతీలలో. ఆయా దేవాలయాల వద్ద. అట్టి వివరాలను బహిరంగపరచి. అట్టి భూములు అన్యాక్రాంతం కాకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు కాకుండా. కాపాడి. ఆయా గ్రామాలలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి. అదేవిధంగా ఆయా గ్రామాలలో ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేసేందుకు. గ్రామానికి అవసరమైన మేరకు ఉపయోగపడే విధంగా. చర్యలు తీసుకోని. మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని. తహసిల్దార్ ఆంజనేయులు ను. కోరినట్లు సత్యనారాయణ తెలిపారు.

గోర్ బోలి (బంజారా భాష)అభివృద్ధిపై సాహితీవేత్తలు దృష్టి సారించాలి

కేతావత్ సోమ్లాల్

వాయిస్ టుడే న్యూస్, జూన్ 24 మేడిపల్లి : భారతదేశంలో 12 నుండి15 కోట్ల జనాభా మాట్లాడే భాష "గోర్ బోలి" బంజారా భాష. ఈ భాషను ఎలా అభివృద్ధి చేసుకోవచ్చో కవులు, కళాకారులు,సాహితీవేత్తలు ఆలోచన చేయాలని ప్రముఖ సాహితీవేత్త,ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ జనరల్ సెక్రెటరీ కేతావత్ సోమ్లాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ గోర్ బంజారాల వేషం దాదాపుగా మరుగున పడి పోయింది. సంస్కృతి సాంప్రదాయాలల్లో కూడా ఆధునీకరణ పేరిట మార్పులు జరుగుతున్నాయి. ఉన్న ఒక్క భాష కూడా మరుగున పడి పోతే గోర్ బంజారా జాతి నశించిపోయే ప్రమాదం ఉంది.గతంలో వేషం, భాష,సంస్కృతి సాంప్రదాయాలు నశించడం వల్ల కొన్ని వందల జాతులు నశించిపోయాయని చరిత్ర మనకు చెప్పుతున్నది. గోర్ బోలి విషయంలో గోర్ జాతి విషయంలో చరిత్ర పునరావృతం కాకుండా ఉండాలంటే,గోర్బోలి బ్రతికి బట్టకట్టాలంటే ఏంచేయాలో కవులు కళాకారులు, సాహితీవేత్తలు ఆలోచించాలి.

ప్రభుత్వంతో పాటు కుల సంఘాలు కూడా సాహిత్యకారులకు తోడ్పాటు అందించాలి.ప్రభుత్వం "గిరిజన జానపద సాహిత్య అధ్యయన కేంద్రాన్ని యేర్పాటు చేసి గోర్బోలిని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలి.గోర్ గోర్ తో గోర్బోలి లోనె మాట్లాడాలి.గోర్ బోలీలో మాట్లాడితే పక్కవాడు చులకన భావంతో చూస్తాడనే భీతిని వీడాలి.గోర్ బోలీని గుర్తించే కదా గోర్ కు పద్మశ్రీ అవార్డులు, సాహిత్య అవార్డులు వస్తున్నాయి.ఇతరులు గోర్ బోలి మాధుర్యాన్ని, ఔనత్యాన్ని,గొప్ప తనాన్ని గుర్తించి గౌరవిస్తుంటే గోరేమో గోర్ బోలీలో మాట్లాడడానికి, పిల్లలకు గోర్ బోలి నేర్పించడానికి వెనకడుగు వేస్తున్నా డు.ఈ అనాగరిక పోకడలను ఇప్పుడే,ఇక్కడే రూపుమాపకపోతే రేపు గోర్ బంజారా జాతి ఉండదు. ఆవేదనను అవగాహన చేసుకోండి,ఆలోచించించి నిర్ణయం తీసుకోండి.ఆలస్యం అమృతం విషం.

ఎమ్మార్వో హసీనాను కలిసిన మేడిపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

వాయిస్ టుడే న్యూస్, జూన్ 24 మేడిపల్లి :మేడిపల్లి మండల ప్రింట్ మీడియా టి.యు.డబ్ల్యూ.జే హెచ్ - 143 నూతన కార్యవర్గం ఎన్నుకోబడిన సందర్భంగా అధ్యక్షుడు, కార్యదర్శి ఆధ్వర్యంలో సోమవారం నాడు మేడిపల్లి ఎమ్మార్వో హసీనా ను మర్యాదపూర్వకంగా కలిసి కార్యవర్గాన్ని పరిచయం చేసి కమిటీ పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో హసీనా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గొడిశాల సోమయ్య గౌడ్ ,ప్రధాన కార్యదర్శి కొండపర్తి నాగభూషణాచారి, కోశాధికారి జిఎం కిషోర్, సంయుక్త కార్యదర్శి రాజపేట నవీన్ చారి కార్యవర్గ సభ్యులు, ఎస్.రఘు,మల్లేష్, ప్రకాష్, బుచ్చిరెడ్డి, పాల్గొన్నారు.

నీట్ పశ్నపత్రాలు లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

పిర్జాదిగూడ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్

వాయిస్ టుడే న్యూస్, జూన్ 24 మేడిపల్లి : నీట్ పశ్నాపత్రాలు లీకేజీని నిరసిస్తూ ప్రశ్న పత్రాల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ 25 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడ్డదని దీనికి పూర్తి బాధ్యత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వహించాలని , దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఈరోజు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు గారి ఆధ్వర్యంలో గాంధీభవన్ వద్ద జరిగిన రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమానికి హాజరైన పిర్జాదిగూడమున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రూనాయక్, ఈ సందర్భంగా శ్రీలత బద్రు నాయక్ మాట్లాడుతూ వైద్యరంగంలో సేవ చేయాలని ఎంతో కష్టపడి నీట్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యి పరీక్ష రాస్తే నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కావడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను తూర్పారా పడుతూ దోషులను రక్షించకుండా కఠినంగా శిక్షించాలని నీట్ పరీక్షలను రద్దుచేసి , మళ్లీ నిర్వహించాలని భవిష్యత్తులో ప్రశ్న పత్రాలు లీకేజీ కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీలత బద్రూనాయక్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ కు 2లక్షల 50 వేలు మంజూరు

ఎల్ ఓ సి నీ అందించిన కాంగ్రెస్ నాయకులు

వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జూన్ 24:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లక్ష్మీపూర్ తండా కు చెందిన భూక్య పూర్ణ అనే గిరిజన మహిళ గత ఆరు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతుంది.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు హామీద్ భూక్య పూర్ణకు రెండు లక్షల 50 వేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి ఎల్ ఓ సి మంజూరు చేయించి వారికి అందించడం జరిగింది. గత ఆరు నెలల నుంచి ఆమె అనారోగ్యం కారణంగా ఆసుపత్రులకు వెళ్తే వైద్యులు ఐదు లక్షల రూపాయలు వరకు సర్జరీకి అవుతాయనీ తెలుపగ గత రెండు రోజుల క్రితం మహిళా కుటుంబ సభ్యులు మండల అధ్యక్షుడు హమీద్ ద్రుష్టికీ తీసుకెళ్లగా రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విషయం తెలియజేశారు. వెంటనే వారు స్పందించి రెండు లక్షల 50 వేల రూపాయలు వారికి మంజూరు చేయడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపిన మహిళా కుటుంబ సభ్యులు.ఎల్ ఓ సి అందించి కుటుంబానికి ఎంతో భరోసాగా నిలిచిన కాంగ్రెస్ పార్టీకి మేము ఎల్లవేళలా రుణపడి ఉంటామని మహిళా కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హమీద్, ఎంపీటీసీ పరశురాములు, సీనియర్ నాయకులు, అంజా గౌడ్, వెంకటయ్య, సత్తయ్య, ఓరిగంటి నరసింహులు, బుఖ్య రమేష్ నాయక్, మురళి నాయక్, ప్రభాకర్, నాంపల్లి, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హైస్కూల్ ముందు డ్రైనేజీ డైవర్షన్ చేయాలని వరంగల్ మున్సిపల్ కమిషనర్కి వినతి పత్రం అందజేసిన గ్రామ యువకులు

వరంగల్ (వాయిస్ టుడే) జూన్ 24: వరంగల్ లోని 1వ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ హైస్కూల్ నుండి అనుకుని వెళ్లే మురుగినీటి కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్యం బారిన పడుతున్న పాఠశాల విద్యార్థులు మరియు పరిసర ప్రాంత ప్రజలు డ్రైనేజీ కాలువ దిగువకు పోతున్న కొద్దీ ఎత్తు ఎక్కువ ఉండడం వలన మురుగు నీరు అంతా ప్రభుత్వ స్కూల్ దగ్గరే ఆగి దోమలు పాములు విషపు కీటకాలు తిరగడం వలన విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల భయాందోళనకు గురవుతున్నారు ఈ ప్రభుత్వ స్కూలులో విద్యార్థులను చేర్పించాలంటే తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోని వరంగల్ మున్సిపల్ అధికారులు అనే గ్రామస్తులు వాపోయారు కావున దయచేసి ఈ డ్రైనేజీ డైవర్షన్ చేయించి ప్రధాన ప్రధాన రహదారి గుండా నిర్మించగలరని పరిసర గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాడకే ని ఎమ్మెల్యే నాగరాజుని అధికారులను వేడుకుంటున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ యువత కత్తుల అనిల్ కుమార్ శ్రీనివాస్ తిరుపతి అరుణ్ గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తొర్రూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేస్తా

పాలకుర్తి ఎంఎల్ఎ ఎం యశస్వినిరెడ్డి

తొర్రూర్ జూన్ 24 వాయిస్ టూడే: తొర్రూర్ మున్సిపాలిటీ ని అన్ని రంగాల లో అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎంఎల్ఎ యశస్విని- ఝాన్సిరెడ్డి తెలియ చేశారు. సోమవారం మున్సిపల్ పరిధి లో లయన్స్ క్లబ్ వారి చే ప్రతిష్టాత్మకంగా నిర్మించబడి నిర్వహించ బడుతున్న హరి హర ముక్తి ధామం లో అదనపు వసతులు,అభివృద్ధి పనుల కు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డి తో కలిసి శంకు స్థాపన చేశారు.ఈ సందర్భం గా ఎంఎల్ఎ-యశస్వినిరెడ్డి మాట్లాడుతూ.,లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినంద నీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన స్మశాన వాటిక లో ఎలాంటి సమస్య లు ఉన్న తమ దృష్టి కి తీసు కొస్తే నిధులు కేటాయించి అభివృద్ధి చేసేందుకు తాను సిద్ధం గా ఉన్నానన్నారు.తొర్రూర్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల లో ప్రజల కు ఎలాంటి సమస్యలు రాకుండ పరిష్కారం చేస్తామన్నారు.ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి సమస్య లు పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ లు డా.కుందూరు రాజేందర్ రెడ్డి,తమ్మెర.లక్ష్మీనరసింహారావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు.సంతోష్, పట్టణ అధ్యక్షుడు-సోమరాజశేఖర్,మున్సిపల్-చైర్మన్,మంగళపల్లి.రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ పి.శాంతికుమార్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు గంజి విజయపాల్ రెడ్డి,కార్యదర్శి పేరుమాండ్ల రమేష్,కోశాధికారి తాటికొండ శ్రీనివాస్,కౌన్సిలర్ లు దొంగరి రేవతి శంకర్,కర్నె నాగజ్యోతి నాగరాజు,నర్మాటి గజానంద్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 26న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్

- ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ

మక్తల్ జూన్ 24 వాయిస్ టుడే ప్రతినిధి: ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జూన్ 26న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపునిస్తున్నట్లు ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ తెలిపారు. కార్పొరేట్, మరియు ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు , ఏక రూప దుస్తులు విక్రయాలు అరికట్టాలని, ఈ – టెక్నో, స్మార్ట్ ఒలంపియాడ్, ఇంటర్నేషనల్ లాంటి బ్రాండ్ల పేర్లతో దోపిడీని అరికట్టాలని, సీబీఎస్ఈ పేరుతో ప్రైవేటు మరియు కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలను నియంత్రణ చేయాలని కోరారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఎటువంటి అనుమతులు లేకుండా కార్పొరేట్ మరియు ప్రైవేటు పాఠశాలలు అక్రమంగా నిర్వహిస్తున్న వసతి గృహాలు పై ఆకస్మిక తనిఖీలు చేసి వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డి ఎస్ సి ద్వారా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేసి పాఠశాలల్లో టీచర్ల నియామకం జరపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల లో త్వరగతిన పుస్తకాలు, ఏకరుప దుస్తులు విద్యార్థులకు అందించాలని కోరారు. ఫీజుల నియంత్రణ కొరకు జిల్లా స్థాయిలో, విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల భాగస్వామ్యంతో కమిటీలను వేయాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంద్ కు పాఠశాల యాజమాన్యాలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి వినయ్,సందీప్ , నిహళ్,నరేష్,నిఖిల్,శరణ్,శివ, రాఘవేంద్ర ,రాజు పాల్గొన్నారు.

ఈ నెల 28న వరంగల్‌లో సీఎం రేవంత్ పర్యటన

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: ఈ నెల 28వ తేదీన శుక్రవారం వరంగల్ నగరంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. నగర అభివృద్ధి దృష్ట్యా ముఖ్యమంత్రి దృష్టి సారించనున్నారు. నగరంలో జరగనున్న అభివృద్ధి పనులపై హనుమకొండ కలెక్టరేట్‌లో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. కుడా పరిధిలో చేపట్టబోయే అండర్ డ్రైనేజీ పనులతో పాటు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వరంగల్‌లోనే ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

తాత్కాలికంగా రైల్వే గేట్‌ల మూసివేత

వాయిస్ టుడే, కాజీపేట: కాజీపేట–బలార్ష మధ్య జరుగుతున్న మూడవలైన్ రైల్వే పనులనిమిత్తం కాజీపేట– ఎల్లాపూర్ స్టేషన్ల మధ్య గల కోమటిపల్లి రైల్వే గేటు మరియు ఎల్లాపూర్– ఉప్పల్ స్టేషన్ల మధ్య గల బావుపేట గ్రామాలకు చెందిన రైల్వే గేట్ లను ఈనెల 26వ తేదీ బుధవారం నుండి వచ్చే నెల 05వ తేదీ వరకు పదిరోజులపాటు మూసివేస్తున్నట్టు అధికారులు తెలిపారు. కోమటిపల్లి గేట్ గుండా హన్మకొండ నుండి దేవన్నపేట తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు, బావుపేట గేట్ గుండా వెళ్లే వారు ప్రత్యామ్నాయంగా వేరే దారుల్లో వెళ్లాలని సీనియర్ సెక్షన్ ఇంజనీరు సూచించారు.

స్కూల్ బస్సులను కండిషన్‌లో ఉంచాలి: ఎస్.ఐ రాజశేఖర్

మందమర్రి జూన్ 24 (వాయిస్ టుడే) స్కూల్ బస్సులను సరైన కండిషన్లో ఉంచాలని మందమర్రి ఎస్.ఐ రాజశేఖర్ అన్నారు. సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్లో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్కూల్ పిల్లలను తీసుకువెళ్లే బస్సులను కండిషన్లో ఉంచుకోవాలని ఫిట్నెస్, ఇన్సూరెన్స్ ,,పర్మిట్ ,డ్రైవింగ్ లైసెన్స్ ,ఫైర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ ,ఉండాలన్నారు. డ్రైవర్లు యూనిఫామ్ లు ధరించాలన్నారు. ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలు బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్సు లో పరిమితి కి మించి విద్యార్థులను ఎక్కించవద్దన్నారు.

జగిత్యాల జిల్లాలో రాజకీయ పవర్ గేమ్

ఓటమి సాకుగా చూపి పక్కన పెట్టే ప్రయత్నం?

బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యే

మొన్నటి దాక యుద్ధ వాతావరణం

ఎమ్మెల్యే చేరికపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రాయికల్:వాయిస్ టుడే : జగిత్యాల జిల్లా కేంద్రం జగిత్యాల నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా తరుచుగా వినపడే పేరు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం లేకున్న పదవి లేకున్నా అప్పటి అధికార పార్టీ అయిన బి ఆర్ఎస్ వైఫల్యాలను ఎండ గట్టడంలో చాలా బిజీగా ఉండేవారు నిత్యం తన మాటలతో ప్రభుత్వాన్ని ఇరుకాటం పెట్టేవారు. ఈయన అంటే కెసిఆర్ కు కూడ ప్రత్యేక గౌరవం ఉండేది, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసీసీ ప్రెసిడెంట్ కూడ అవుతారని అప్పట్లో కుప్పల తెప్పలుగా వార్తా కథనాలు వచ్చాయి . కానీ అనూహ్య పరిణామాల మధ్య రేవంత్ రెడ్డి పిసిసి ప్రెసిడెంట్ గా ఎంపికయ్యారు.

ఈ కాలక్రమంలో మరల ఎన్నికలు వచ్చాయి. ఎమ్మెల్యేగా, ఎంపి గా పోటీ చేసి ఒడి పోవడంతో ఓటమి సాకు చూపి పక్కకు పెట్టే ప్రయత్నంలో స్వంత పార్టీ లో ఉన్న వ్యతిరేకులు సిద్ధంగా ఉన్నట్లు ప్రజలలో పుకార్లు వినిపిస్తున్నాయి.

ఓటమి సాకుగా

జగిత్యాల ఎమ్మెల్సీ ప్రజా నాయకుడిగా పేరు ఉన్నప్పటికినీ ఆయన ఎమ్మెల్యేగా ఓటమి పలు అయ్యారు ఆయన నిత్యం ప్రజలలో ఉండి ప్రజల కోసమే పని చేసినప్పటికీ జగిత్యాల పట్టణంలో ఆయన పూర్తిగా వెనకంజ లోకి వెళ్లిపోయారు,ఇది ఇలాగే ఉండగా ఆయన తీసుకున్న మరో కీలక నిర్ణయం ఎంపీగా పోటీ చేయడం భారతీయ జనతా పార్టీ హిందు నినాదంతో పాటు అయోధ్య రామాలయ ప్రతిష్టాపన పేరు, యువతలో మోడీ మ్యానియా బలంగా ఉంది ఈ సందర్భంలో ఎంపీగా పోటీ చేసి నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రతి పట్టణాలకు, గ్రామలకుతిరిగి ప్రజలకు దగ్గరయ్యారు కానీ వెన్ను పొటు దారుల ద్రోహం మరియు, మోడీ హవాతో రెండవ సారి ఓటమి పాలయ్యారు ఆయన

ఓటమిని సాకుగా చూపి కొందరు కాంగ్రెస్ పార్టీ వాళ్లే అధిష్టానానికి తప్పుడు సమాచారం ఇస్తున్నట్లు ప్రజలలో చర్చ జరుగుతుంది ఆయన 40 సంవత్సరాల రాజకీయ ప్రతిష్టకు మచ్చ తెచ్చి ప్రయత్నం జరుగుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మొన్నటి దాక యుద్ధ వాతావరణం

జగిత్యాల బి ఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి మధ్య మొన్నటి దాక భారీ మాటల యుద్ధమే జరిగింది, అక్రమ నివాసాలకు సంబంధించి ఇటీవల బయటకు వచ్చిన అంశాల పట్ల ఎమ్మెల్సీ స్పందించ గా మరుసటి రోజే ఎమ్మెల్యే సంజయ్ కూడ కలెక్టర్ ఫిర్యాదు చేసి మాటల యుద్ధానికి తెరలేపారు దాంతో నియోజకవర్గంలో యుద్ధ వాతావరణం తలపించిం. ది బి ఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ గా కొనసాగింది, ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ సైతం బదిలీ అయ్యారు.

ఎమ్మెల్యే కాంగ్రెస్ రావడం పట్ల ఆగ్రహం

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గత పది సంవత్సరాల బిఆర్ ఎస్ పాలనలో అనేక సార్లు ఆ పార్టీ నాయకులు సముచిత స్థానం ఇస్తామని ప్రకటించిన పోలేదు. కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని అనేక ఇబ్బందుల పలు అయిన కార్యకర్తలను కంటి రెప్పల కాపాడుకున్నారు, ఇలాంటి విలువలు కలిగిన వ్యక్తిని జీవన్ రెడ్డిని చూసి నేటి రాజకీయ జంప్ జిలానీ లకు నేర్చుకోవాలి.

అలాంటి ఆయనకు వ్యక్తిరేకంగా ఉన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను స్వంత పార్టీ నియోజకవర్గ నాయకుడిని అయిన ఆయనకే చెప్పకుండా కాంగ్రెస్ లోకి చేర్చుకోవడం పట్ల తీవ్రమైన ఆగ్రహ వ్యక్తం చేసినట్లు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

ఎమ్మెల్యే చేరికను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీలో అత్యంత సీనియర్ నాయకులు ఆయన ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిగా అసెంబ్లీ టైగర్ గా పేరుపొందారు ఎంతటి పత్యార్థినైన మాటలతో చెమటలు పట్టించ గల సమర్థులు ఆయన అలాంటి నాయకులు రాష్ట్రంలో కొందరు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులకు ఏకు మెకు అయిపోతారు అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై కక్ష్య పెట్టుకుని ఆయనను ఓడించారని పలువురు ఆయన అభిమానులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు.

అపవాదాలు నమ్మకండి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వాయిస్ టుడే జూన్ 24 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని 4 మార్కెట్ కమిటీలకు సంబంధించిన పదవులు ఇంకా ఎవరికి ఇవ్వలేదని , అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరిని సంప్రదించిన తర్వాతనే మార్కెట్ కమిటీ చైర్మన్ లను, వైస్ చైర్మన్ లను, డైరెక్టర్లను, అధికారికంగా ప్రకటిస్తామని మంత్రి నాగేశ్వరరావు అన్నారు. వార్తా పత్రికలలో వస్తున్న పుకరులను నమ్మవద్దు అని అన్నారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోము అని అన్నారు . ఈ మేరకు అందరికీ న్యాయం చేయాలని గజ్వేల్ నియోజక వర్గంలోనీ అన్ని మండలాల నుంచి తరలి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి మరియు ఉమ్మడి జిల్లా మంత్రి దామోదర రాజనరసింహ కి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ.రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు , కప్పర భాను ప్రకాష్ , బయ్యారం మల్లా రెడ్డి , సిద్దిపేట జిల్లా ఎస్ సి.డిపార్ట్మెంట్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్, వెంకట్ రామ్ రెడ్డి, నాయిని యాదగిరి , రాచకొండ ప్రశాంత్ శ్రీనివాస్ గుప్త. వడ్ల కొండ రవీందర్ గౌడ్, అనిల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థిని ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం

వాయిస్ టుడే జూన్ 24 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా చేర్యాల్ మండలం లోని పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయినా స్వామి లక్ష్మి ల కుమార్తె ఐశ్వర్య జనగాంలోని ఏబీవీ కాలేజ్‌లో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుకుంటుంది... తండ్రి స్వామి రెండు సంవత్సరాల క్రితం మరణించగా తల్లి ఆర్థిక ఇబ్బందుల్లో ఉందనే విషయాన్నీ హెచ్ ఎమ్ . కిష్టయ్య ఉపాధ్యాయులు సంఘ సేవకులు అందె విజయ్ కుమార్ దృష్టికి తీసుకు రాగ మంద భాస్కర్ రెడ్డి, స్నేహ (హైదరాబాద్) దంపతులకు విషయం తెలుపగ అమ్మాయిని తన ఉన్నత విద్య అయిపోయేంత వరకు బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఈ సంవత్సరం ఫ్రీ 35000, చెల్లించ డానికి ప్రిన్సిపాల్‌తో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా అందె విజయ్ కుమార్ దంపతులు సేవా కార్యక్రమాల్లో తమతో కలిసి పని చేయడానికి ముందుకు వచ్చిన స్నేహ దంపతులను అభినందించారు.

ఎర్రవల్లి - మర్కుక్ మధ్య క్రికెట్ ఫైనల్ మ్యాచ్

వాయిస్ టుడే జూన్ 24 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో గత 15 రోజులుగా ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి క్రికెట్ టోర్నమెంట్ ఈ రోజు ఎర్రవల్లి / మర్కుక్ మధ్య ఫైనల్ మ్యాచ్ తో ముగిసింది.మర్కుక్ జట్టు విజేతగా, ఎర్రవల్లి జట్టు రన్నరప్ గా నిలిచాయి.అనంతరం విజేతలకు మొదటి బహుమతి 11 వేల రూపాయలు లెజెండ్ యూత్ అసోసియేషన్ వారు అందజేశారు.రెండవ బహుమతి 5వేల రూపాయలు ప్యాక్స్(జగదేవపూర్) వైస్ చైర్మన్ బాలరాజు అందజేశారు.ఇరుజట్లకు బహుమతులను గజ్వేల్ బార్ అసోసియేషన్ చైర్మన్,రోటరీ క్లబ్ గజ్వేల్ శాఖ అధ్యక్షులు చెన్ రాజ్ పాండరి ఆర్థిక సహకారంతో అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చెన్ రాజ్ కృష్ణ, మర్కుక్ సీనియర్ ప్లేయర్ సంతోష్, లెజెండ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చెన్ రాజ్ కృష్ణ, మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ ని ఇంతటి ఘన విజయం చేసిన కమ్మరి బాలరాజు,చెన్ రాజ్ పండరి లెజండ్ యూత్ అసోసియేషన్ సభ్యులకు,టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని గ్రామాల క్రికెట్ టీంలకు, క్రికెట్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ

రామకృష్ణాపూర్ జూన్ 24 (వాయిస్ టుడే) రామకృష్ణాపూర్ పోలీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 20వేల రూపాయల బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, పౌచెస్, స్కేల్స్ విద్యార్థినులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు శేఖర్ బాబు మాట్లాడుతూ రామకృష్ణాపూర్ పోలీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పడి ఏడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విద్యార్థినిలకు అందజేయడం జరిగిందని అన్నారు. గతంలో పట్టణంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని భవిష్యత్తులో కూడా అసోసియేషన్ తరపున సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పాఠశాలలో మంచినీళ్లు తాగే విషయంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించి వారికి వాటర్ ప్యూరిఫైయర్ తన సొంత ఖర్చులతో ఇస్తానని పాఠశాల హెచ్.ఎం కు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్ప శ్రీనివాస్ రాజ్ కుమార్, రాజు, సతీష్ రామ్, శ్రీధర్ అక్కపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

- 105 ఫిర్యాదులు...

కామారెడ్డి బ్యూరో జూన్ 24 వాయిస్ టుడే: ప్రజావాణి లో వివిధ మండలాలల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయా మండల అధికారులు, డివిజనల్ అధికారుల నుండి దృశ్య మాధ్యమం ద్వారా తక్షణ పరిష్కారాన్ని మార్గం సుగమం చేస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తరువాత సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న కలెక్టర్ కు నేరుగా వినతులు అందిస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో కలెక్టరేట్ కిటకిట లాడింది. మొదటిసారిగా ఫిర్యాదును ఆన్ లైన్ లో నమోదు చేసుకుని నెంబరు ఇచ్చిన మీదటే ఫిర్యాదీదారులు తమ వినతులను కలెక్టర్ కు అందజేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ 105 వినతులను స్వీకరించారు. ప్రధానంగా విద్య,వైద్య, బిసి,గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, ఆపద్బాంధు , మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర అంశాలకు సంబంధించి ఫిర్యాదులు అందాయి. అట్టి ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ పరిష్కరించవలసినదిగా ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వినతులను దృశ్య మాధ్యమం ద్వారా స ఫిర్యాదీదారుని సమస్యను వివరిస్తూ పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకసారి సమస్య పరిష్కార నిమిత్తం వచ్చిన ఫిర్యాదీదారుడు తిరిగి మరల రాకూడని విధంగా పరిష్కారము లేదా సహేతుక కారణం తెలపాలన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రజావాణిలో ఇప్పటి వరకు 4,300 వినతులు పెండింగులో ఉన్నాయని, అందులో కొన్ని ఓపరిష్కరించినా ఆన్ లైన్ లో అప్డేట్ చేయకపోవడం వల్ల పెండింగ్ కనిపిస్తున్నాయని అన్నారు. అందరు అధికారులకు లాగిన్,పాస్వర్డ్ లు అందించామని, ప్రజావాణి తో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరింపదగినవి వెంటనే పరిశీలించాలని, లేని వాటికి తగు ప్రత్యామ్నాయ మార్గం ఫిర్యాదీదారునికి తెలపాలన్నారు. ఫిర్యాదులపై నేటి నుండి ప్రత్యేక దృష్టిపెట్టి మండల స్థాయి తహసీల్దార్లు రోజు 25 నుండి 30, ఆర్డీఓ లు రోజు వంద చొప్పున ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ నీటి కుళాయిల సర్వే సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఉదయం ఆర్డీఓ లు, తహసీల్దార్లతో ప్రజావాణి అర్థవంతంగా నిర్వహించుటపై కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ చందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖకు 68, ఉపాధి కల్పన శాఖకు 2, డీఆర్డీఓ 6, మున్సిపల్ 2, ఎడి సర్వే 2, బి.సి.వెల్ఫేర్ 2, విద్యుత్తు 10 అగ్రికల్చర్ 2, ఎడ్యుకేషన్ 3, ఫారెస్ట్ 2, సివిల్ సప్లై 3, డి.ఎం. సివిల్ సప్లై 1, డి.ఎం.హెచ్. ఓ., 1, డి.పి. ఓ. 1 ఆయా శాఖలకు అన్ని కలిపి మొత్తం 105 వచ్చాయి.

సిపిఐలోకి భారీగా వలసలు

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి సీతారాంపురం గ్రామపంచాయతీకి చెందిన 50 కుటుంబాలు సోమవారం కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ నందు జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని కూనంనేని అందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరం కోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మాజీ సర్పంచ్ బోడా రాములు,బానోత్ మోహన్, పుణెం నాగయ్య, బానోత్ భద్రు, నూనావత్ రాంచందర్, ముత్తయ్య, మాలోత్ నర్సింహా, భూక్యా శ్రీను నేతృత్వంలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు మామిడాల ధనలక్ష్మి నాయకులు ఈ రామారావు, గోపాల్ రావు, కళ్లెం పూర్ణచందర్, నూనావత్ గోవిందు,మూడ్ సంపత్ కుమార్, జర్పుల ఉపేందర్, సపావట్ రవి తదితరులు పాల్గొన్నారు.

రైతులు వరి నారుమళ్ళు సకాలంలో పోసుకోవాలి

వాయిస్ టుడే జూన్ 24 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా వరి సాగు చేసే రైతులు సకాలంలో వరి నార్లు పోసుకోవాలని మండల రైతులకు వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి నారుమడ్ల పట్ల పలు సూచనలు సూచించారు. మర్కూక్ మండలంలో వివిధ గ్రామాల్లో నారు మళ్లను పరిశీలించారు. మన మండలలో రైతులు వానాకాలంలో నార్లు ఆలస్యంగా పోసుకుంటున్నారని దీని ద్వారా పంట దిగుబడి తక్కువ వచ్చే అవకాశం ఉందని ఇప్పుడు తొందరగా నార్లు పోసుకుంటే యాసంగిలో ముందుగా వరి వేసుకోవడానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. మరియు యాసంగి పంట సమయంలో వడగండ్ల వర్షాలు కురిసి వడ్లు రాలిపోవడం వల్ల రైతుల నష్టపోతున్నారని రైతులకు జాగ్రత్తలు వివరించారు. కావున రైతులు దీర్ఘకాలిక రకాలను (150 రోజుల) జూన్ చివరి వరకు మద్దకాలిక రకాలను (135 రోజులు) జూలై 15 లోపు స్వల్పకాలిక రకాలను(120రోజులు) జూలై చివరి వరకు నార్లు పోసుకోవాలి అని సూచించారు. నారుమడిని బాగా దున్నిన తర్వాత అనగా రెండు లేదా మూడు సార్లు దమ్ముచేసి చదును చేసుకోవాలి అని మండల రైతులతో అన్నారు. నారు మడిలో కొంచెం ఎత్తులో నీరు పెట్టడానికి, తీయడానికి వీలుగా కాలువలను ఏర్పాటు చేసుకుంటే మంచిదనీ అన్నారు.ఎకరానికి సరిపడే నారుమడికి విత్తనం చల్లెముందు కిలో నత్రజని, 12-14 రోజులకు మరో కిలో నత్రజని వేసుకోవాలని అన్నారు. కిలో భాస్వరం, కిలో పొటాష్ ఎరువులను దుక్కిలో చల్లుకోవాలని సూచించారు. జింకు లోప సవరణకు లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపిన ద్రావణాన్ని పిచికారీ చేయాలని అన్నారు. మెట్ట నారుమడిలో ఇనుప ధాతు లోపాన్ని గమనిస్తే సరిచేసుకోవాలని మరియు నారు పీకే ఏడు రోజుల ముందు ఒక్కో గుంట విస్తీర్ణానికి 400 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఇసుకలో కలిపి చల్లుకోవాలిని పలుచగా నీరు ఉంచాలని మండల రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్,రైతులు పాల్గొన్నారు.

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం

వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపుమేరకు సోమవారం వేములవాడ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి ఆధ్వర్యంలో చెక్కపల్లి గ్రామ చౌరస్తా వద్ద జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది, పార్టీ తరపున గెలిచి వేరే పార్టీలోకి వెళ్లి కన్న తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని మోసం చేయడానికి మనసు ఎలా వచ్చిందని పార్టీ కార్యకర్తలు విమర్శించారు. అనంతరం సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచులు .సుమన్, మల్లారం తిరుపతి, పిట్టల వెంకటేష్, లక్ష్మణ్, పసుల అంజి, తీగల శ్రీనివాస్ పొన్నం మహేష్, రవీందర్ రెడ్డి, గుంటి అంజయ్య, బండారి శ్రీనివాస్, సంతోష్ , తలారి రవి, ఎడపెల్లి రవి, ఎదపెల్లి మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

1న రుణమాఫీకి శ్రీకారం!

హైదరాబాద్, జూన్ 24: రుణ మాఫీ పథకం అమలుకు జూలై ఒకటో తేదీ నుంచే సర్కారు శ్రీకారం చుట్టనుంది. ఆగస్టు 15వ తేదీలోపు ప్రక్రియ మొత్తం పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది. ఈ మేరకు నిధులు సమీకరించాలని ఆర్థిక శాఖకు కూడా ఆదేశాలు వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. రుణ మాఫీ అమలుకు దాదాపు రూ.31 వేల కోట్లు అవసరమని సర్కారు అంచనా వేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు ఆదాయ మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వు బ్యాంకు నుంచి అప్పులు తీసుకోవటం, కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలను వసూలు చేసుకోవటం, 'ఆదాయ శాఖల' నుంచి నిధులను సర్దుబాటు చేసుకోవాలని కసరత్తు చేస్తోంది.

గంజాయి బ్యాచ్.. బాలికపై గ్యాంగ్ రేప్..

కూలీ పనులకు తల్లి.. ఇంట్లో ఆమె ఒక్కతే

తొలుత ఫోన్ ద్వారా పరిచయమైన ఓ యువకుడు

తర్వాత మరో నలుగురు.. వీరి ద్వారా ఆమె గంజాయి మత్తులోకి

పలుమార్లు సామూహిక అత్యాచారం.. గర్భం దాల్చడంతో వెలుగులోకి

కాచిగూడలో ఘటన.. ఐదుగురిపై పోక్సో కేసు.. అందరూ పరారీలో

బర్కత్‌పుర జూన్ 24 : ఫోన్ ద్వారా పరిచయమైన బాలికను గంజాయి మత్తులోకి దింపిన ఓ యువకుడు, తన స్నేహితులతో కలిసి ఆమెపై పలుమార్లు అత్యాచారానికి ఒడిగట్టాడు. బాలిక గర్భం దాల్చడంతో ఈ ఘోరం బయటపడింది. కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఒక మహిళ తన 15 ఏళ్ల కూతురుతో కలిసి కాచిగూడ పరిధిలో నివాసం ఉంటూ రోజూ కూలీ పనులకు వెళుతోంది. బాలిక ఆరో తరగతి దాకా చదువుకొని, బడి మానేసి ఇంటి వద్దే ఉంటోంది.

గనులు, పర్యావరణం రెండు కళ్లు!

ఖనిజ రంగంలో ఆత్మనిర్భరత సాధిస్తాం: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, జూన్ 24 : గనుల తవ్వకం, పర్యావరణ పరిరక్షణ దేశానికి రెండు కళ్లలాంటివని, వీటికి తాము సమ ప్రాధాన్యమిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఢిల్లీలో కీలకమైన, తక్కువగా లభించే ఖనిజాల (క్రిటికల్ మినరల్) గనుల నాలుగో విడత వేలాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'కొత్త గనుల చట్టం వచ్చాక గనుల వేలానికి తీసుకున్న నిర్ణయంలో భాగంగా.. ఇప్పటివరకు 3 విడతల వేలం పూర్తయింది. నాలుగో విడత వేలం మొదలైంది. ఈ కొత్త చట్టం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తాం. ఈ రంగం ఆర్థికంగా రాష్ట్రాలకు లబ్ది చేయడంతో పాటు వేలమందికి ఉపాధి కల్పిస్తుంది' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

సికిల్ సెల్ అనీమియా వ్యాధిని నివారణ చేయాలి

మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ హెల్పర్ జాయింట్ సెక్రెటరీ జయ

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 24): సికిల్ సెల్ అనీమియా వ్యాధిని శాశ్వతంగా నివారణ చేయడానికి ఈనెల 19 నుండి జులై మూడో తారీకు వరకు ట్రైబల్ ఏరియా లోని గిరిజనులకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి తప్పనిసరిగా స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే తప్పనిసరిగా సరి అయిన చికిత్సలు అందించాలని మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ జాయింట్ సెక్రెటరీ జయ అన్నారు. సోమవారం నాడు న్యూఢిల్లీ నుండి జిల్లా కలెక్టర్లకు ఐటీడీఏ పీవో లకు సిఖిల్ సెల్ అనీమియా వ్యాధి గిరిజన గ్రామాలలో ఆదివాసి గిరిజనులకు శోకకుండా తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక సమూహం అని హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ కణాలకు ఆక్సిజన్ సరఫరా చేయడంలో బాధ్యత వహిస్తుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం ప్రత్యేకంగా గిరిజన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలు మరియు గిరిజన పిల్లల కొరకు ప్రత్యేకంగా రూపొందించబడినదని గిరిజన ఏరియాలోని గిరిజనులకు ఎటువంటి వ్యాధులు సోకకుండా సికిల్ సెల్ అనిమయ వ్యాధిని పారదొలడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలలోని హాబిటేషన్స్ లలోని గిరిజన ప్రజలకు, పాఠశాలల్లో, పిహెచ్సి లలో, అంగనవాడి సెంటర్లలో, ఈ వ్యాధి గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి తప్పనిసరిగా 0 నుండి మొదలుకొని 40 సంవత్సరాలు ఉన్నవారికి స్క్రినింగ్ టెస్టులు చేయాలని అన్నారు. ఈ వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే ప్రతి రోజు క్రమం తప్పకుండా నీటిని పుష్కలంగా తాగాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, హిమోగ్లోబిన్ కు మేలు చేసే పండ్లను ఎక్కువగా తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఈ విధంగా జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి రోగాలు దరి చేరవని ప్రజలకు తప్పకుండా తెలియజేయాలని అన్నారు.

ప్రతిరోజు గిరిజనులకు క్యాంపులు నిర్వహించి, స్క్రీనింగ్ టెస్ట్ లకు సంబంధించిన ఫోటోలు, వీడియో గ్రాఫులు దానికి సంబంధించిన రిపోర్టులు తప్పనిసరిగా పంపించాలని, మెడికల్ క్యాంపులు, స్క్రి నింగ్ టెస్టులకు సంబంధించిన ప్రగతిని అప్పగించిన వైద్య సిబ్బంది తప్పనిసరిగా పూర్తిచేసే విధంగా వైద్యాధికారులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని అన్నారు.

అనంతరం భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న 50 ఆశ్రమ పాఠశాలలో, 23 పీఎంహెచ్ హాస్టల్లో,30 వసతి గృహాలలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ఆదివాసి గిరిజన గ్రామాలలో సికిల్ సెల్ అని మీయా వ్యాధి నిర్ధారణ వైద్య శాఖ ద్వారా క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి సికిల్ సెల్ అనీమియా టెస్టులు నిర్వహిస్తున్నామని, ఈ వ్యాధి గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, అదనపు డి ఆర్ డి ఓ ఎన్ రవి, జిల్లా ఉపాధి కల్పనాధికారి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసార్ చౌరస్తాలో పోలీసులు నాక బంది

68 మోటార్ వాహనాలు సీజ్

కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు

కామారెడ్డి బ్యూరో జూన్ 24 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాం సార్ చౌరస్తా లో పోలీసులు నాక బంది నిర్వహించారు. కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాలతో నెంబర్ ప్లేట్ వాహనాలు, సంబంధిత ధ్రువ పత్రాలు లేని వాహనాలు, సైలెన్సర్ అత్యధికంగా సౌండ్తో వెళ్తున్న వాహనాలను, ఆటోలు, అన్ని రకాల ద్విచక్ర వాహనాలు, మూడు చక్రవాహనాలు,కామారెడ్డి సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఎస్ఐలు, సిఐలు, సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిజాంసాగర్ ఎక్స్ రోడ్ వద్ద స్పెషల్ డ్రైవ్ పట్టణంలో, గ్రామాల నుంచి వచ్చే వ్యక్తులు వారి మోటార్ సైకిల్ లకు, కార్లకు, ఆటోలకు నెంబర్ ప్లేట్లు లేకుండా విచ్చలవిడిగా తిరుగుతున్నందున,వారికి కౌన్సిలింగ్ చేసి, వారి వాహనాలకు నంబర్ ప్లేట్లు బిగించుకునే విధంగా చేయడమే గాక, మిగతా 68 వాహనాలను సీజ్ చేశామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావు, పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ సీఐ రామన్, రూరల్ ఎస్సై రాజు, అనిల్ కుమార్, కామారెడ్డి పట్టణ ఎస్ఐలు ఇంద్రసేనారెడ్డి, మురళి, ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.